


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 79 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఎన్.టి.ఆర్ జిల్లా గురువారం 2 ఏప్రిల్ 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 79 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : NTR DIST, THU 2 APRIL 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur



## ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం.. పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

- ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం
- సతీసమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు
- స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పణ
- వేదమంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా జరిగిన వేడుక
- కల్యాణాన్ని వీక్షించేందుకు భారీగా తరలివచ్చిన భక్తులు

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం బుధవారం రాత్రి కన్నుల పండువగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు, తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ ఈ వేడుక అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా సాగింది. ఈ దివ్య కల్యాణ మహోత్సవం కోసం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. విద్యుత్ దీపాల కాంతులతో ఆలయ ప్రాంగణం దేదీప్యమానంగా వెలిగిపోయింది. వేలాది మంది భక్తులు ఈ అపురూప ఘట్టాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు తరలివచ్చారు. రామనామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. పండితులు సంప్రదాయబద్ధంగా కల్యాణ ఘట్టాన్ని నిర్వహించి, భక్తులకు స్వామివారి ఆశీస్సులు అందజేశారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో

- మిగతా2లో

## ఇరాన్ గత పాలకుడి కంటే ఇతను కొంచెం నయం



- కాల్పుల విరమణ కోసం ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అభ్యర్థించారని ట్రంప్ వెల్లడి
- అతడికి తక్కువ తీవ్రవాద భావజాలం, ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని వివరణ
- హర్మ్యూజ్ జలసంధిని పూర్తిగా తెరిస్తేనే కాల్పుల విరమణపై పరిశీలన అని షరతు
- షరతులు అంగీకరించకుంటే ఇరాన్‌ను నామరూపాల్లేకుండా చేస్తామని హెచ్చరిక
- మళ్లీ రాతియుగానికి పంపిస్తాం అంటూ పోస్ట్

- మిగతా2లో



## అమరావతిపై చంద్రబాబుది డ్రామా.. ఇదే మా ప్లాన్ బీ

- అమరావతిపై అసెంబ్లీ తీర్మానం ఒక డ్రామా అన్న జగన్
- రాజధానిపై ప్లాన్-బీ ప్రతిపాదించిన మాజీ సీఎం
- మచిలీపట్నం-విజయవాడ-గుంటూరుతో 'మావిగన్' కారిడార్ సూచన
- సీఎం, మంత్రులు హైదరాబాద్‌కు షటిల్ సర్వీస్ చేస్తున్నారంటూ విమర్శ
- అమరావతి పేరిట లక్షల కోట్ల దోపిడీకి ప్లాన్ చేస్తున్నారని ఆరోపణ

- మిగతా2లో

## ఏపీ ప్రజలకు అభినందనలు.. కానీ మా సంగతేంటి?

- అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించడాన్ని స్వాగతిస్తున్నాం... కానీ!: పొన్నం ప్రభాకర్
- బిల్లుకు చట్టబద్ధత నేపథ్యంలో ఏపీ ప్రజలకు అభినందనలు తెలిపిన మంత్రి
- అయితే కేంద్రం తెలంగాణకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని విమర్శ
- ఒక రాష్ట్రానికి చట్టబద్ధత కల్పిస్తూ, మరో రాష్ట్రానికి హామీలు విస్మరించడం సరికాదన్న మంత్రి



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ఏర్పాటుకు చట్టబద్ధత కల్పిస్తూ లోక్ సభలో బిల్లు ఆమోదించడాన్ని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఇదే సమయంలో ఆయన కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.తెలంగాణ రాష్ట్రానికి విభజన సందర్భంగా ఇచ్చిన హామీల

- మిగతా2లో

# అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్ సభ ఆమోదం

## నేడు రాజ్యసభ ముందుకు బిల్లు

- ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత
- పునర్విభజన చట్ట సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- చర్చ నుంచి వాకౌట్ చేసిన వైసీపీ ఎంపీలు
- నేడు రాజ్యసభ ముందుకు రానున్న బిల్లు
- రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారనున్న బిల్లు





**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే కీలక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ బుధవారం 'ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం సవరణ బిల్లు-2026'ను సభలో ప్రవేశపెట్టారు. చర్చ అనంతరం, ఈ బిల్లు ఆమోదం పొందినట్లు ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు. ఈ బిల్లుపై సభలో సుమారు రెండు గంటల పాటు సుదీర్ఘ చర్చ జరిగింది. తెలుగుదేశం, బీజేపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీలు బిల్లుకు మద్దతు పలకగా, వైసీపీ ఎంపీలు చర్చ మధ్యలో సభ నుంచి వాకౌట్ చేశారు. 2024 జూన్ 2 నుంచి ఈ సవరణ వర్తించేలా బిల్లులో పొందుపరిచారు. ఈ చట్ట సవరణతో రాష్ట్రానికి అమరావతి ఏకైక రాజధానిగా చట్టపరమైన భద్రత లభిస్తుంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, "అమరావతి రైతుల కన్నీళ్ల మీద ఈ చట్టం నిర్మాణమైంది. ఇది ఆంధ్ర ప్రజల కలల రాజధాని" అని అన్నారు. బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ, "అమరావతి ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగానే ఉంటుంది" అని స్పష్టం చేశారు.లోక్‌సభ ఆమోదం పొందిన ఈ బిల్లు నేడు గురువారం (ఏప్రిల్ 2) రాజ్యసభ ముందుకు వెళ్లనుంది. పెద్దల సభలో కూడా ఆమోదం పొందితే, రాష్ట్రప తి ఆమోదంతో చట్టంగా మారనుంది. దీం తో గతంలో వచ్చిన మూడు రాజధానుల ప్రతిపాదనకు చట్టపరంగా తెరపడినట్లవుతుంది.



## అనిల్ అంబానీ చుట్టూ బిగుసుకుంటున్న ఉచ్చు...

### తాజాగా కేసు నమోదు చేసిన సీబీఐ

- ఎల్ఐసీకి రూ.3,750 కోట్ల నష్టం కలిగించారన్న ఆరోపణలు
- రిలయన్స్ కమ్యూనికేషన్స్, అనిల్ అంబానీపై సీబీఐ కేసు నమోదు
- తప్పుడు సమాచారంతో రూ.4,500 కోట్ల ఎన్‌సీడీలు విక్రయించారని ఫిర్యాదు
- ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక ఆధారంగా ఫిర్యాదు చేసిన ఎల్ఐసీ
- ఇప్పటికే పలు బ్యాంకుల మోసం కేసులను ఎదుర్కొంటున్న ఆర్‌కామ్

- మిగతా2లో

## హిట్ అండ్ రన్ నేరాల కంటే ఘోరంగా ఓ పార్టీ రాజకీయాలు చేస్తోంది



- వింజమూరు సభలో వైసీపీని టార్గెట్ చేసిన సీఎం చంద్రబాబు
- కళ్లార్పకుండా అసత్యాలు ప్రచారం చేస్తోందని ఆగ్రహం
- నెల్లూరు జిల్లాలో పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట వేస్తామని హామీ
- గోదావరి పుష్కరాల్లోగా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడి
- చేనేతలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం ప్రారంభం

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు పరోక్షంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హిట్ అండ్ రన్ నేరాల కంటే ఘోరంగా ఓ పార్టీ రాజకీయాలు చేస్తోందని, కళ్లార్పకుండా అసత్యాలు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. నెల్లూరు జిల్లా వింజమూరులో జరిగిన 'పేదల సేవలో'

- మిగతా2లో



## ఇరాన్ మిస్సైళ్లు యూరప్‌ను కూడా తాకగలవు

- యూరప్‌ను తాకగల క్షిపణులను ఇరాన్ అభివృద్ధి చేసిందన్న రూబియో
- అణుబాంబు తయారీకి ఇరాన్ అత్యంత సమీపంలో ఉందని వెల్లడి
- ఇరాన్‌పై సైనిక చర్య విజయవంతంగా సాగుతోందన్న అమెరికా
- చర్చలకు సిద్ధమేనని, కానీ షరతులు వర్తిస్తాయని స్పష్టం
- హోర్ముజ్ జలసంధిలో జోక్యం చేసుకోవద్దని ఇరాన్‌కు హెచ్చరిక

- మిగతా2లో

## తేయాకు ఆకులు కోసి, కార్మికులతో సెల్ఫీ దిగిన ప్రధాని నరేంద్రమోదీ

- అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అసోంలో పర్యటించిన ప్రధాని మోదీ
- తేయాకు తోటను సందర్శించి మహిళా కార్మికులతో కలిసి ఆకులు కోసిన వైనం
- గోగముఖ్‌లో జరిగిన బహిరంగ సభకు హాజరు
- అసోంలో బీజేపీ హ్యాట్రిక్ సాధిస్తుందని ధీమా
- రాహుల్ గాంధీకి వందోసారి ఓటమి తప్పదని వ్యాఖ్యలు

- మిగతా2లో



## జగన్ వ్యాఖ్యలన్నీ అబద్ధాలే.. అమరావతిపై మంత్రి నారాయణ సమగ్ర వివరణ

- అమరావతి నిర్మాణ ఖర్చుపై జగన్ చెప్పేవన్నీ అబద్ధాలని ఖండన
- ప్రజాధనం ఒక్క పైసా లేకుండానే అమరావతి నిర్మాణం అని స్పష్టీకరణ
- అమరావతి ఆర్థిక రాజధానిగా రాష్ట్రానికి ఆదాయం తెస్తుందని వెల్లడి
- 2028 ఆగస్టు నాటికి రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని ధీమా

- మిగతా2లో



## ఎడిటర్ వ్యూ

# అమరావతికి ఓకే.. కానీ, కండీషన్స్ అప్లై

రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు గాను ఏపీ పునర్విభజన చట్టానికి సవరణలు చేసేందుకు లోక్ సభ ఆమోదముద్ర వేసింది. అధికార, విపక్షాలు అన్నీ ఈ చట్ట సవరణకు మద్దతు తెలపడంతో మూజువాణి ఓటుతోనే లోక్ సభ ఆమోదముద్ర వేసినట్లైంది. అయితే సభలో ఈ అంశంపై మాట్లాడిన వివిధ పార్టీలు బిల్లుకు మద్దతు చెబుతూనే కొన్ని అభ్యంతరాలు లేవనెత్తడం విశేషంగా వ్యాఖ్యానిస్తున్నారు. ప్రధానంగా బిల్లును యథాతథంగా ఆమోదించలేమంటూ వాకౌట్ చేసిన వైసీపీతోపాటు బిల్లును సమర్థించిన కాంగ్రెస్, ఎస్పీ తదితర పార్టీలు కొన్ని కీలకసూచనలు చేశాయి.రాజధాని అమరావతి నిర్మాణం కోసం భూములు త్యాగం చేసిన రైతులకు ముందుగా న్యాయం చేయాలని వివిధ పార్టీలు సూచించాయి. ప్రధానంగా వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ రాజధాని నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారు? రైతులకు అభివృద్ధి చేసి ఇస్తామన్న ప్లాట్లు ఎప్పుడిస్తారు? రైతులు ఎలా న్యాయం చేస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాజధాని మొదటి దశ నిర్మాణం పూర్తికాకుండానే అదనపు భూ సమీకరణకు ఎందుకు వెళుతున్నారో స్పష్టం చేయాలని కోరారు.ఇక మిథున్ రెడ్డి తర్వాత సభలో మాట్లాడిన కాంగ్రెస్, సమాజ్ వాది ఎంపీలు సైతం అమరావతి బిల్లును సమర్థిస్తూనే కొన్ని సూచనలు చేశారు. ప్రధానంగా సమాజ్ వాది పార్టీకి చెందిన ఎంపీ ధర్మేంద్ర యాదవ్ వ్యాఖ్యలు ఆసక్తికర చర్చకు దారితీశాయి. రాజధాని అమరావతి బిల్లును తాము సమర్థిస్తున్నామని, అయితే రాజధానిగా విశాఖను ఎంపిక చేస్తే బాగుండేదని ధర్మేంద్ర యాదవ్ వ్యాఖ్యానించారు. అదేవిధంగా తమ పార్టీ రైతుల పక్షపాతి అని పేర్కొంటూ రాజధాని రైతులకు తక్షణ న్యాయం చేయాలని సమాజ్ వాది తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.కాంగ్రెస్ నేత మాణిక్కం ఠాగూర్ సైతం రాజధానిగా అమరావతికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఎవరూ ఏపీకి అన్యాయం చేయాలని చూసినా తమ పార్టీ అంగీకరించదని తేల్చిచెప్పారు. అయితే రాజధాని రైతులకు న్యాయం చేయడం విస్మరించొద్దని సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన తెలంగాణ ఎంపీలు రఘురామిరెడ్డి, గడ్డం వంశీకృష్ణ సైతం రాష్ట్ర పునర్విభజన సవరణ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొన్నారు. విభజన హామీలను నెరవేర్చాలని వంశీకృష్ణ కోరగా, ఖమ్మంజిల్లాకు చెందిన గ్రామాలను తిరిగి తెలంగాణకు వదిలేయాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి వ్యాఖ్యానించారు. మొత్తానికి రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే విషయంలో అన్నిపార్టీలు ఒకే మాటపై నిలబడినా, రాజధాని రైతుల విషయంలో విపక్షం కొంచెం గట్టిగా మాట్లాడటం ప్రత్యేకంగా నిలిచిందని అంటున్నారు.

# హిట్ అండ్ రన్ నేరాల కంటే ఘోరంగా ఓ పార్టీ రాజకీయాలు చేస్తోంది

- మొదటి పేజి తరువాయి

కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగించారు. ప్రతిపక్షం చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు.

**హిట్ అండ్ రన్ కంటే దారుణం**

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ విషయంలో వైసీపీ అసత్యాలు ప్రచారం చేస్తోందని చంద్రబాబు ఆరోపించారు. 2018-19లోనే తమ ప్రభుత్వం రూ.285 కోట్లతో హార్బర్ నిర్మాణానికి కేంద్రానికి ప్రతిపాదనలు పంపిందని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు ఆ వాస్తవాలను వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కృష్ణపట్నం పోర్టును వాణిజ్యపరంగా మార్చినప్పుడు నాటి కాంగ్రెస్ పాలకులు పట్టించుకోలేదని అన్నారు.

కూటమి ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు మత్స్యకారులకు ఎన్నడూ అన్యాయం చేయరని భరోసా ఇచ్చారు. ఏపీ జలాల్లోకి తమిళనాడు మత్స్యకారులు వచ్చి వేట చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని నెల్లూరు, తిరుపతి కలెక్టర్లకు వేదిక నుంచే చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**సంక్షేమ పథకాల వెల్లువ**

ప్రజలపై ఉన్న అభిమానంతోనే తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని చంద్రబాబు తెలిపారు. ప్రతి నెలా రూ.2,750 కోట్లను కేవలం పెన్షన్ల కోసమే వ్యయం చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని, పొరుగున ఉన్న తమిళనాడులో కేవలం రూ.1000 మాత్రమే ఇస్తున్నారని పోల్చి చెప్పారు. 'తల్లికి వందనం' కింద గత ఏడాది అందించిన ఆర్థిక సాయాన్ని మళ్లీ జూన్‌లో ఆడబిడ్డల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించారు. 'దీపం 2.0' పథకం కింద ఏటా మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామని, త్వరలోనే పైపులైన్ల ద్వారా ఇంటింటికీ గ్యాస్ సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు.

**అభివృద్ధి, పెట్టుబడులే లక్ష్యం**

సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధికి కూడా తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ.1300 కోట్లు అడ్వాన్స్‌గా ఇచ్చిందని, గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని, రామాయపట్నం, దుగరాజపట్నం వంటి పోర్టులు రానున్నాయని తెలిపారు.

ఉదయగిరిలో డ్రోన్లు, మానవ రహిత విమానాల తయారీ పరిశ్రమ రాబోతోందని, పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా మారిందని అన్నారు. ఇఫ్కో సెజ్ ద్వారా 80 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని చెప్పారు.

**సుపరిపాలన - చేనేతలకు వరం**

సుపరిపాలన అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ మహాయజ్ఞానికి ఎవరు ఆటంకం కలిగించినా సహించేది లేదని, ప్రభుత్వ సేవల్లో లోపాలుంటే ఆకస్మిక తనిఖీలు చేస్తానని హెచ్చరించారు. డిసెంబరు నాటికి 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలు చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద 93 వేల చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, 11,443 పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, ఇందుకోసం రూ.153 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. అనంతరం, లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందించారు. ఈ సందర్భంగా చేనేతలు సీఎంను నూలు దండతో సత్కరించారు.

# తేయాకు ఆకులు కోసి, కార్మికులతో సెల్ఫీ దిగిన ప్రధాని నరేంద్రమోదీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అసోంలోని దిబ్రుగఢ్ జిల్లాలోని ఒక తేయాకు తోటను సందర్శించారు. అక్కడి మహిళా కార్మికులతో కలిసి తేయాకు ఆకులను కోశారు. వారితో సెల్ఫీలు దిగారు. ఈ ఫోటోలను మోదీ తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. పలువురు కార్మికులు మోదీతో సెల్ఫీ దిగేందుకు ఆసక్తి చూపించారు. మోదీ రాక నేపథ్యంలో గిరిజన కార్మికులు సంప్రదాయ నృత్యంతో ఆయనకు స్వాగతం పలికారు.

**బహిరంగ సభలో రాహుల్ గాంధీపై విమర్శలు**

అసోం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గోగముఖ్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. అసోంలో బీజేపీ మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ యువరాజు రాహుల్ గాంధీకి వందోసారి ఓటమి తప్పదని ఎద్దేవా చేశారు.అసోం మాజీ సీఎం శర్బానంద సోనోవాల్, ప్రస్తుత ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విభజన విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. అసోంలో ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఆదివాసీల హక్కులను కాపాడుతామని హామీ ఇచ్చారు.

# అమరావతిపై చంద్రబాబుది డ్రామా.. ఇదే మా ప్లాన్ బీ

అమరావతి రాజధాని నిర్మాణంపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమరావతిని రూ.2 లక్షల కోట్ల భారీ ఆర్థిక కుంభకోణంగా అభివర్ణించిన ఆయన, దీనికి ప్రత్యామ్నాయంగా 'ప్లాన్ బి' పేరుతో 'మావిగన్' (మీ×వి+గుంచీ) అనే కొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు నగరాలను కలుపుతూ ఈ రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయవచ్చని ఆయన సూచించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈరోజు మీడియాతో మాట్లాడారు.

**ఏమిటీ 'మావిగన్' ప్లాన్?**

జగన్ వివరించిన 'మావిగన్' ప్రణాళిక ప్రకారం, మచిలీపట్నం నుంచి విజయవాడ (70 కి.మీ.), విజయవాడ నుంచి గుంటూరు (40 కి.మీ.) వరకు విస్తరించి ఉన్న 110 కిలోమీటర్ల కారిడార్‌ను రాజధాని ప్రాంతంగా ప్రకటించాలి. ఈ ప్రాంతంలో ఇప్పటికే 35-40 లక్షల జనాభా నివసిస్తోందని, జాతీయ రహదారి వంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయని జగన్ గుర్తుచేశారు. అమరావతికి ప్రతిపాదించిన రూ.2 లక్షల కోట్లలో కేవలం 10% నిధులు, అంటే రూ.20,000 కోట్లతో ఈ ప్రాంతంలో రింగ్ రోడ్లు, ఇతర అనుసంధాన మార్గాలు ఏర్పాటు చేస్తే, ఇది సహజంగానే ఒక మెగాసిటీగా, అభివృద్ధి కేంద్రంగా మారుతుందని ఆయన వివరించారు. తన హయాంలో మచిలీపట్నం పోర్టు పనులు ప్రారంభించామని, దానివల్ల ఈ ప్రాంతానికి మరింత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే అభివృద్ధి చెందిన ఈ ప్రాంతంలో అవినీతికి ఆస్కారం తక్కువ కాబట్టే, ప్రస్తుత ప్రభుత్వం ఈ ప్రణాళికను పక్కన పెట్టిందని ఆరోపించారు.

**అమరావతి.. అవినీతి రాజధాని**

అమరావతిని 'అవినీతి రాజధాని'గా జగన్ అభివర్ణించారు. చంద్రబాబు ప్రభుత్వమే కేంద్రానికి, బ్యాంకులకు ఇచ్చిన లెక్కల ప్రకారం, అమరావతిలో కేవలం రోడ్లు, కరెంట్, డ్రైనేజీ వంటి కనీస వసతులకే ఎకరానికి రూ.2 కోట్లు ఖర్చవుతుందని తెలిపారు. ఈ లెక్కన 50,000 ఎకరాలకు రూ.1 లక్ష కోట్లు, లక్ష ఎకరాలకు రూ.2 లక్షల కోట్లు అవసరమవుతాయని, ఇది రాష్ట్రాన్ని దివాళా తీయించడానికేనని విమర్శించారు. చంద్రబాబు తన గత, ప్రస్తుత పాలనలో కలిపి ఏడేళ్లలో కేవలం రూ.8,000 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, ఈ వేగంతో ప్రాజెక్టు పూర్తి చేయడానికి ఎన్ని దశాబ్దాలు పడుతుందని ప్రశ్నించారు.నిర్మాణ వ్యయాల్లో భారీ అవినీతి జరుగుతోందని జగన్ ఆరోపించారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో ఐదు నక్షత్రాల సౌకర్యాలతో ఫ్లాట్ నిర్మించడానికి చదరపు అడుగుకు రూ.4,500 ఖర్చయితే, అమరావతిలో రూ.11,000 నుంచి రూ.14,000 వరకు చూపిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఉచితంగా ఇసుక, భూమి, జీఎస్టీ మినహాయింపులు ఇస్తున్నా ఇంత భారీ వ్యయం ఎందుకని నిలదీశారు. టవర్ల నిర్మాణం, ఫ్లైఓవర్ల వ్యయాన్ని ఇతర నగరాలతో పోల్చి, భారీ వ్యత్యాసాలను ఎత్తిచూపారు. అమరావతిలో కిలోమీటర్ ఫ్లైఓవర్‌కు రూ.170 కోట్లు చూపిస్తుంటే, తన హయాంలో విజయవాడ బెంజ్ సర్కిల్‌లో కేవలం రూ.35 కోట్లతో పూర్తి చేశామన్నారు. ఢిల్లీలోని కొత్త పార్లమెంట్, తెలంగాణ సచివాలయం కన్నా ఏపీ అసెంబ్లీ, హైకోర్టుల నిర్మాణ వ్యయాలు ఎక్కువగా ఉండటాన్ని ఆయన తప్పుపట్టారు.సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ కుటుంబాలు హైదరాబాద్‌లోనే ఉంటున్నాయని, వారు అమరావతికి కేవలం షటిల్ సర్వీస్ చేస్తున్నారని జగన్ ఎద్దేవా చేశారు. 2014 నుంచి ఇప్పటివరకు సుదీర్ఘకాలం పాలనలో ఉన్న చంద్రబాబు అమరావతికి ఏం చేశారని, రైతులకు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. అమరావతిపై తీర్మానం పేరుతో అసెంబ్లీలో చంద్రబాబు కొత్త డ్రామా ఆడారని, సభను కేవలం తనను, వైసీపీని దూషించడానికి వాడుకున్నారని విమర్శించారు. అమరావతిపై ఉన్న శ్రద్ధ వల్ల విద్యా దీవెన, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని, రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా, కర్నూలును న్యాయ రాజధానిగా చేయాలన్నదే తమ విధానమని పునరుద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చాక అమరావతి కుంభకోణంపై పూర్తిస్థాయి విచారణ జరిపి, దోషులను శిక్షిస్తామని జగన్ హెచ్చరించారు.

# ఇరాన్ గత పాలకుడి కంటే ఇతను కొంచెం నయం

అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్ కొత్త నాయకత్వం తమతో కాల్పుల విరమణ కోరిందని వెల్లడించారు. అయితే, తాము అందుకు అంగీకరించాలంటే కీలకమైన హర్మూజ్ సముద్ర మార్గంపై తమ షరతులకు ఒప్పుకోవాల్సి ఉంటుందని అన్నారు. అంతవరకు సైనిక ఒత్తిడి కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం సోషల్ మీడియా వేదికగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "గత పాలకుడితో పోల్చితే ఇరాన్ నూతన పాలకుడు (సుప్రీం లీడర్) కొంచెం నయం అనిపిస్తున్నాడు. అతడికి తక్కువ తీవ్రవాద భావజాలం, ఎక్కువ తెలివితేటలు ఉన్నాయి. ఇప్పుడతను అమెరికాతో కాల్పుల విరమణ కోరారు!" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. హర్మూజ్ జలసంధిని స్వేచ్ఛగా, సురక్షితంగా తెరిచి ఉంచినప్పుడు మాత్రమే కాల్పుల విరమణ ప్రతిపాదనను పరిశీలిస్తామని ఆయన తేల్చిచెప్పారు. ప్రపంచ ఇంధన రవాణాలో హర్మూజ్ జలసంధి అత్యంత కీలకమైనది కావడంతో కాల్పుల విరమణకు ట్రంప్ ఈ అంశాన్ని ముందుకు తెస్తున్నారు. ఈ షరతులను నెరవేర్చే వరకు ఇరాన్‌పై సైనిక చర్యలను మరింత తీవ్రతరం చేస్తామని ట్రంప్ తన పోస్ట్‌లో హెచ్చరించారు. "మాటవినకుంటే ఇరాన్‌ను నామరూపాల్లేకుండా చేస్తాం లేదా వారు చెప్పినట్లుగా మళ్లీ రాతియుగానికి పంపిస్తాం!" అని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ కూడా విలేకరులతో మాట్లాడుతూ, ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు, ఒత్తిడిని కొనసాగించేందుకు తమ బలగాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత రవాణాను కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

# ఏపీ ప్రజలకు అభినందనలు.. కానీ మా సంగతేంటి?

- మొదటి పేజి తరువాయి

అమలులో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లో తెలంగాణకు పలు కీలక హామీలు ఉన్నాయని, వాటి అమలు విషయంలో కేంద్రం వివక్షపూరితంగా వ్యవహరించడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు.బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం, సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా వంటి కీలక ప్రాజెక్టులు ఇంకా ఆచరణకు నోచుకోలేదని అన్నారు. ఈ ప్రాజెక్టులు తెలంగాణ అభివృద్ధికి కీలకమని గుర్తుచేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు వంటి అంశాల్లో కూడా కేంద్రం మాట తప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక రాష్ట్రానికి చట్టబద్ధతతో ముందుకు తీసుకెళ్లే చర్యలు తీసుకుంటూ, మరో రాష్ట్రానికి ఇచ్చిన హామీలను విస్మరించడం సరైనది కాదని మంత్రి అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ విభజన చట్టంలో పొందుపరిచిన అన్ని హామీలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# జగన్ వ్యాఖ్యలన్నీ అబద్ధాలే.. అమరావతిపై మంత్రి నారాయణ సమగ్ర వివరణ

మాజీ ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న ఆరోపణలపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అమరావతి నిర్మాణ ఖర్చులు, ఇతర అంశాలపై జగన్ చెబుతున్నవన్నీ పచ్చి అబద్ధాలని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఆయన పదేపదే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీలో తాను స్వయంగా అధికారులతో మాట్లాడి వాస్తవాలు తెలుసుకున్నానని, జగన్ మాత్రం నోటికి వచ్చిన లెక్కలు చెబుతున్నారని విమర్శించారు.

**అమరావతికి తిరుగులేని చట్టబద్ధత**

అమరావతి రాజధాని విషయంలో జగన్ ఇకపై ఎలాంటి గందరగోళం సృష్టించలేరని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014కు కీలక సవరణ చేసిందని, సెక్షన్ 5, సబ్-సెక్షన్ 2లో అమరావతి రాజధాని ప్రాంతాన్ని (217 చదరపు కిలోమీటర్లు) స్పష్టంగా నిర్వచించిందని తెలిపారు. ఈ చట్టసవరణతో రాజధానిపై పూర్తిస్థాయి స్పష్టత వచ్చిందని, ఇది రాష్ట్ర ప్రజలకు శుభవార్త అని అన్నారు. గతంలో జగన్ ఆడిన "మూడు ముక్కలాట"కు ఈ సవరణతో తెరపడిందని, ఇకపై ఆయన ఎన్ని వేషాలు వేసినా చెల్లవని వ్యాఖ్యానించారు.

**ప్రజాధనంతో కాదు.. ల్యాండ్ పూలింగ్‌తోనే నిర్మాణం**

అమరావతి నిర్మాణానికి రూ. 2 లక్షల కోట్లు అవుతుందని జగన్ చెప్పడం హాస్యాస్పదమని మంత్రి నారాయణ కొట్టిపారేశారు. ప్రజాధనం నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండానే రాజధాని నిర్మాణం జరుగుతుందని పునరుద్ఘాటించారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొచ్చిన ల్యాండ్ పూలింగ్ విధానమే దీనికి ఆధారం. రైతుల నుంచి సమీకరించిన భూమిని అభివృద్ధి చేసి, వారికి కొంత వాటా ఇచ్చాక మిగిలిన ప్రభుత్వ భూమిని అమ్మి, ఆ డబ్బుతోనే నిర్మాణాలు చేపడతాం. దీనికోసం ప్రస్తుతం బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుంటాం. ప్రభుత్వం వద్ద సుమారు 5,000 ఎకరాలకు పైగా భూమి ఉంది. భవిష్యత్తులో దీని విలువ పెరిగాక అమ్మితే, ఆ డబ్బుతో అప్పులు తీర్చడమే కాకుండా, రాష్ట్రానికి అదనపు ఆదాయం కూడా వస్తుంది" అని ఆయన వివరించారు.

**ఆర్థిక వృద్ధి కేంద్రంగా అమరావతి**

అమరావతి కేవలం పరిపాలనా రాజధాని కాదని, రాష్ట్రానికి ఒక ఆర్థిక చోదక శక్తి (ఎకనామిక్ గ్రోత్ ఇంజిన్)గా మారబోతోందని నారాయణ ధీమా వ్యక్తం చేశారు. "ఈరోజు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో 70 శాతం ఒక్క హైదరాబాద్ నుంచే వస్తోంది. అదేవిధంగా కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై, మహారాష్ట్రకు ముంబై ఆర్థిక కేంద్రాలుగా ఉన్నాయి. ఆ నగరాల నుంచి వచ్చే ఆదాయాన్ని మిగతా జిల్లాల అభివృద్ధికి పంచుతున్నారు. అదే దూరదృష్టితో చంద్రబాబు అమరావతిని నిర్మిస్తున్నారు" అని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం వంటివి నిర్మించడం ద్వారా పర్యాటకం, హోటల్ రంగం అభివృద్ధి చెంది, వేలాది మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు.

**2028 ఆగస్టు డెడ్‌లైన్**

ముఖ్యమంత్రి చంద్రబాబు తన అపార అనుభవంతో రూపొందించిన ప్రణాళిక ప్రకారం పనులు వేగంగా జరుగుతాయని, 2028 ఆగస్టు నాటికి అమరావతిని పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని నారాయణ స్పష్టం చేశారు. కొన్ని భవనాలు ఇప్పటికే పూర్తయ్యాయని, దశలవారీగా మిగతా పనులు కూడా పూర్తవుతాయని చెప్పారు. తాము ప్రజల కోసం రాజధాని కడుతుంటే, జగన్ మాత్రం తన బొమ్మను సర్వే రాళ్లపై వేసుకోవడానికి రూ.750 కోట్లు, హైదరాబాద్, వైజాగ్‌లలో ప్రజాధనంతో ప్యాలెస్‌లు కట్టుకున్నారని తీవ్రంగా ఆరోపించారు.గత ఐదేళ్లలో రాజధాని కోసం భూములిచ్చిన రైతులను జగన్ ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులను మంత్రి గుర్తుచేశారు. మహిళలని కూడా చూడకుండా బూటుకాళ్లతో తన్నారని, లాఠీఛార్జీలు చేసి, ఫెన్సింగ్ వేసి నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల త్యాగాలకు, పోరాటానికి ఈరోజు చట్టసవరణతో న్యాయం జరిగిందని, ఇక రాష్ట్ర ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

# అనిల్ అంబానీ చుట్టూ బిగుసుకుంటున్న ఉచ్చు... తాజాగా కేసు నమోదు చేసిన సీబీఐ

పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ, ఆయన సంస్థ రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్) చుట్టూ ఉచ్చు మరింత బిగుస్తోంది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ)కి రూ.3,750 కోట్ల మేర నష్టం కలిగించారన్న ఆరోపణలపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) బుధవారం కేసు నమోదు చేసింది. ఈ కేసులో అనిల్ అంబానీ, ఆర్‌కామ్‌తో పాటు కొందరు గుర్తుతెలియని ప్రభుత్వ ఉద్యోగులు, ఇతరులను నిందితులుగా చేర్చారు.ఎల్ఐసీ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదు చేసినట్లు సీబీఐ ఒక ప్రకటనలో తెలిపింది. కుట్ర, మోసం, నిధుల దుర్వినియోగం వంటి అభియోగాలతో పాటు అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఆర్‌కామ్ ఆర్థిక పరిస్థితిపై తప్పుడు సమాచారం ఇచ్చి, ఆస్తులకు మించిన భద్రత ఉందని నమ్మించి, రూ.4,500 కోట్ల విలువైన నాన్-కన్వర్టిబుల్ డిబెంచర్లను (ఎన్‌సీడీ) ఎల్ఐసీకి మోసపూరితంగా అంటగట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

బీడీవో ఇండియా ఎల్ఎల్‌పీ అనే సంస్థ 2020 అక్టోబర్ 15న ఇచ్చిన ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికను ఎల్ఐసీ తన ఫిర్యాదుకు ఆధారంగా చూపింది. బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి సేకరించిన నిధులను దుర్వినియోగం చేయడం, అనుబంధ సంస్థల ద్వారా నిధులను దారి మళ్లించడం, నకిలీ బిల్లులతో నిధులు పొందడం వంటి అనేక అక్రమాలకు ఆర్‌కామ్ పాల్పడినట్లు ఆడిట్‌లో తేలింది.ఆర్‌కామ్, అనిల్ అంబానీపై సీబీఐ కేసులు నమోదు చేయడం ఇది మొదటిసారి కాదు. ఇప్పటికే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) నేతృత్వంలోని పలు బ్యాంకులను మోసం చేశారన్న ఆరోపణలపై మూడు కేసులు నమోదయ్యాయి. ఎస్‌బీఐకి రూ.2,929.05 కోట్లు నష్టం కలిగించారన్న కేసులో సీబీఐ అధికారులు అనిల్ అంబానీని ఢిల్లీలో రెండు రోజుల పాటు విచారించారు కూడా. ఎస్‌బీఐతో పాటు పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి పలు బ్యాంకులు కూడా ఆర్‌కామ్‌పై ఫిర్యాదులు చేశాయి. ప్రస్తుతం ఈ కేసులన్నింటిపైనా దర్యాప్తు కొనసాగుతోందని సీబీఐ వెల్లడించింది.

# ఇరాన్ మిస్సైళ్లు యూరప్‌ను కూడా తాకగలవు

యూరప్‌లోని సుదూర ప్రాంతాలను సైతం తాకగల క్షిపణులను ఇరాన్ అభివృద్ధి చేసిందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా చేపట్టిన సైనిక చర్యను సమర్థిస్తూ, ఇరాన్ ఆయుధ కార్యక్రమాలతో ప్రపంచానికి పెను ముప్పు ఉందని ఆయన హెచ్చరించారు.

ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో రూబియో మాట్లాడుతూ, ఇరాన్ ఇటీవల ప్రయోగించిన క్షిపణులు తమ అంచనాలకు మించిన సామర్థ్యాన్ని ప్రదర్శించాయని తెలిపారు. "ఆ క్షిపణులు యూరప్‌లోని చాలా ప్రాంతాలకు చేరగలవు" అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో అమెరికా ప్రధాన భూభాగాన్ని కూడా లక్ష్యంగా చేసుకునే దీర్ఘశ్రేణి క్షిపణుల తయారీకి ఇరాన్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఇరాన్ క్షిపణి, అణు కార్యక్రమాలను వేర్వేరుగా చూడలేమని రూబియో స్పష్టం చేశారు. "ఇరాన్ ఇప్పటికే 60 శాతం స్వచ్ఛతతో యురేనియంను శుద్ధి చేసింది. కేవలం 12 నుంచి 14 రోజుల్లోనే దాన్ని 90 శాతం స్వచ్ఛతకు (అణుబాంబు తయారీకి అవసరమైన స్థాయి) చేర్చగలదు. అణుబాంబులో ఉపయోగించడానికి తప్ప 60 శాతం శుద్ధి చేసిన యురేనియం వల్ల మరో ప్రయోజనం ఉండదు" అని ఆయన వివరించారు.

ఇరాన్ తన అణు కార్యక్రమానికి రక్షణ కవచంగా అత్యాధునిక ఆయుధాలను సమకూర్చుకోకుండా నిరోధించేందుకే సైనిక చర్య ప్రారంభించామని రూబియో తెలిపారు. ఇరాన్ వాయుసేన, నౌకాదళాన్ని ధ్వంసం చేయడం, క్షిపణి లాంచర్లను నిర్వీర్యం చేయడం, డ్రోన్లు, క్షిపణుల తయారీ ఫ్యాక్టరీలను ధ్వంసం చేయడం వంటి నాలుగు లక్ష్యాలతో ఈ ఆపరేషన్ సాగుతోందని చెప్పారు. "ఈ లక్ష్యాల సాధనలో మేము అనుకున్నదానికంటే వేగంగా ఉన్నాం. లక్ష్యానికి చాలా దగ్గరగా ఉన్నాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సైనిక చర్య కొనసాగుతున్నప్పటికీ, చర్చల ద్వారాలు తెరిచే ఉన్నాయని, ఇరుపక్షాల మధ్య సందేశాలు మార్పిడి జరుగుతున్నాయని రూబియో అన్నారు. అయితే, చర్చల పేరుతో కాలయాపన చేయడాన్ని సహించబోమని, దొంగచాటు చర్చలకు అంగీకరించబోమని స్పష్టం చేశారు. హర్మూజ్ జలసంధిలో నౌకల రవాణాకు ఇరాన్ ఆటంకం కలిగిస్తే అది అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు నష్టం కలుగుతుందని హెచ్చరించారు.

# ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం.. పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి

భాగంగా జరిగే ఈ కల్యాణ వేడుకకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు హాజరయ్యారు. భక్తుల సౌకర్యార్థం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కల్యాణ వేడుక భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని పంచింది. ఈ వేడుకలో చంద్రబాబు, భువనేశ్వరి దంపతులతో పాటు మనవడు నారా దేవాన్ష్ కూడా పాల్గొన్నాడు.

# ఎన్‌టీఆర్ భరోసాతో పేదలకు సామాజిక భద్రత... జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ...





విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 01.ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా పేదలకు సామాజిక భద్రత లభిస్తోందని.. జిల్లాలో 2,26,775 మంది లబ్ధిదారులకు దాదాపు రూ. 98.45 కోట్ల మేర పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ బుధవారం విజయవాడ అర్బన్ పరిధిలోని సీతన్నపేట ప్రాంతంలో జరిగినపెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులఇంటివద్దే పెన్షన్లుఅందిస్తున్న తీరునుపరిశీలించారు.వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా, సమర్ధవంతంగా జరుగుతోందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించే ప్రక్రియను నిరంతరం కొనసాగిస్తున్నామని, ప్రభుత్వ సామాజిక భద్రత పథకాలు పేదల జీవనోపాధికి బలంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. సామాజిక భద్రత పెన్షన్లు వృద్ధులు,విభిన్న ప్రతిభావంతులు తదితరులకు ఆర్థిక స్థిరత్వం, గౌరవప్రదమైనజీవనం,ఆరోగ్య సంరక్షణను అందిస్తాయని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు....

# ఇది ప్రజాస్వామ్యమా లేక నీ తాడేపల్లి కొంప సైకో రాజ్యమా జగన్మోహన్ రెడ్డి?రాచకొండ లక్ష్మయ్య...

గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 01.ఈరోజు అవ్వ తాతలకు పించను ఇచ్చే కార్యక్రమం జరిగినది కార్యక్రమంలో 51 డివిజన్ ప్రెసిడెంట్ బొంతల సాయి బాబా ఆధ్వర్యంలో పింఛన్లు ఇచ్చే కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ ఈరోజు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రెస్మీట్లో మాట్లాడుతూ న్యూ నీవు ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పదవి చేశావు ఈరోజు కూడా మాట్లాడటం రావటం లేదు. ప్రజల నవ్వుకుంటున్నారు జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు కైనా మాట్లాడుతూ నేర్చుకో ఈరోజు అమరావతిపై నువ్వూ నీ ఉన్మాద వైసిపి నాయకులు కక్కుతున్న విషం చూస్తుంటే వీరు మన రాష్ట్ర నాయకులా లేక మన మధ్యే ఉంటూ విద్వేషాలు నింపే తీవ్రవాదులా అన్న అనుమానం కలుగుతోందని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు,

బొత్స .. ధర్మాన.. సమాధానం చెప్పండి:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు మీరు మంత్రిగా పనిచేశారు బచ్చా సత్యనారాయణ పిసిసి అధ్యక్షుడిగా పనిచేశారు ఈరోజు మైండ్ పోయిన వాళ్ళలాగా మాట్లాడుతున్నారు, ధర్మన్న , బొచ్చ మీరు ఒకప్పుడు హైదరాబాద్ అభివృద్ధిని చూసి ఓర్వలేకపోయారు, ఇప్పుడు మన సొంత రాజధాని అమరావతిని అభివృద్ధి చేస్తుంటే ఎందుకు ఈ ఏడుపు? ఆంధ్రుల ఆత్మగౌరవమైన అమరావతిని అడ్డుకోవడమే మీ ఏకైక అజెండానా? మూర్ఖుడు లాగా ఉన్నారు, అమరావతి ఏమైనా పరాయి దేశమా?: “అమరావతిలో ఉన్న ఇతరులను వెల్లిపోమంటే?” అనీ మీ వై చీప్ లు ప్రశ్నిస్తున్నారంటే.. ఇది మీ తాడేపల్లి కొంప అనుకుంటున్నారా? అమరావతి ఆంధ్రులందరి ఆస్తి. అక్కడ ప్రజలను బెదిరించడానికి మీరేమైనా తాలిబన్లా? విద్వేష రాజకీయాలు: ప్రాంతాల మధ్య, కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టి పబ్బం గడుపుకోవాలని చూసే మీ వైసిపి కుట్రలు ఇక సాగవు. రాష్ట్రాన్ని ముక్కలు చేయాలని చూస్తున్న మీ ఆలోచనలు పాకిస్తాన్ ఉగ్రవాదుల మనస్తత్వం కన్నా దారుణంగా ఉ న్నాయని లక్ష్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు, మనరాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటూ, ప్రజల మధ్య చిచ్చు పెట్టే ఈ వాదం.. తీవ్రవాదం కన్నా భయంకరంఒక ప్రాంతం అభివృద్ధి చెందుతుంటే చూసి సంతోషించాల్సింది పోయి, ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం మీ దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనం అని లక్ష్మయ్య అన్నారు,



అమరావతిపై మీ ద్వేషాన్ని ఆపకపోతే, ప్రజలే మీకు తగిన బుద్ధి చెప్పి మిమ్మల్ని భూస్థాపితం చేస్తారు అని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య హెచ్చరించారు ఈరోజు శ్రీనగర్ 7/4లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం 51వ డివిజన్లో పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ బొంతల సాయిబాబు బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య 45 బూతు ఇన్చార్జి 39వ బూతు ఇన్చార్జి కోటపాటి ప్రభాకర్ పార్టీ సీనియర్ నాయకులు చామంతి బాబు ఇండ్ల మాధవరావు సోషల్ మీడియా ఇన్చార్జి సాగిరి వెంకట్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు...

# తెలుగువారి ఆత్మగౌరవానికి చరిత్రాత్మక ఘట్టం

**అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం**

**ఈ విజయం ప్రతి ఒక్కరికి అంకితం**

**ప్రధాని మోదీ దూరదృష్టి, సీఎం చంద్రబాబు పట్టుదలతోనే..అమరావతి చట్టబద్ధత సాధ్యం**

**ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు**

**ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్1 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలుగువారి ఆత్మగౌరవానికి చారిత్రాత్మక ఘట్టమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఈ నిర్ణయం కేవలం పరిపాలనా చర్య మాత్రమే కాకుండా ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవానికి లభించిన చారిత్రాత్మక న్యాయమని ఆయన పేర్కొన్నారు.అమరావతి రాజధాని నిర్మాణం కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికీ ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని, రైతుల త్యాగాలు, ప్రజల ఆశలు, యువత భవిష్యత్తు ఇప్పుడు వాస్తవ రూపం దాల్చే దిశగా అడుగులు వేస్తున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మద్దతు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టుదల, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, మంత్రి నారా లోకేష్ కృషి వల్లే అమరావతి చట్టబద్ధత సాధ్యమైందని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు. వారికి రాష్ట్ర ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. 2015లో భూ సమీకరణ పథకం ద్వారా 28 వేలకుపైగా రైతులు స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలకు పైగా భూమిని ఇచ్చి ప్రపంచంలోనే అరుదైన ప్రజా ఉద్యమానికి నాంది పలికారని ఆయన గుర్తు చేశారు. భూమి రైతుకు ఆస్తి మాత్రమే కాక భావోద్వేగమని, అయినప్పటికీ రాష్ట్ర భవిష్యత్తు కోసం వారు చేసిన త్యాగం అపూర్వమని కొనియాడారు. మూడు రాజధానుల ప్రతిపాదనతో గత ఐదేళ్లలో అమరావతి అభివృద్ధి తీవ్రంగా దెబ్బతిందని, పెట్టుబడులు తగ్గడం, నిర్మాణాలు ఆగిపోవడం, రైతులు ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని ఆయన విమర్శించారు. అయినప్పటికీ 1600 రోజులకు పైగా సాగిన రైతుల నిరసన పోరాటం అమరావతిపై ఉన్న ప్రజల నమ్మకాన్ని ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి అభివృద్ధి తిరిగి పట్టాలెక్కిందని, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిపాలనా భవనాల నిర్మాణం, జాతీయ స్థాయి సంస్థల ఏర్పాటుతో రాజధాని నిర్మాణం వేగంగా కొనసాగుతోందన్నారు. దీనివల్ల వేలాది మంది కార్మికులకు ఉపాధి లభిస్తుండగా, యువతకు భవిష్యత్తులో లక్షలాది ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయని తెలిపారు. అమరావతిని ప్రపంచ స్థాయి గ్రీన్‌ఫీల్డ్ రాజధానిగా తీర్చిదిద్దేందుకు కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నాయని, ఒకే రాజధాని -- సమగ్ర అభివృద్ధి అనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అమరావతి అభివృద్ధి



చెందితేనే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు, అవకాశాలు చేరుతాయని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అమరావతి శాశ్వత రాజధానిగా నిలవడం ద్వారా రాష్ట్ర చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని, గతంలో ఉన్న అనిశ్చితి, అనుమానాలకు ఇప్పుడు ముగింపు పలుకుతూ రాష్ట్రం అందమైన భవిష్యత్తు వైపు అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.

# విద్యుత్ వైరు తెగి వ్యక్తి మృతి

అద్దంకి : పెన్ పవర్, ఏప్రిల్, 01 విద్యుత్ వైరు ఒక్కసారిగా తెగి కింద పడుతున్న సమయంలో అటుగా ద్విచక్ర వాహనంపై మేతమోపుతో వస్తున్న యువకుడిపై పడటంతో అక్కడకక్కడే మృత్యువాత పడిన ఘటన మండలంలోని శంకవరప్పాడు గుర్రంవారి పాలెం గ్రామాల పొలాలలో జరిగింది. శంఖవరప్పాడు గ్రామానికి చెందిన కె గోపిగా స్థానికులు గుర్తించారు. గ్రామస్తులు వెంటనే విద్యుత్ అధికారులకు మరియు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి విద్యుత్ అధికారులు వెళ్లి ప్రమాద వివరాలను సేకరిస్తున్నారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

# అభివృద్ధి ధ్యేయంగా శాసనసభ్యులు వేగేశనరేంద్ర వర్మ రాజు పనిచేస్తున్నారు

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 1: అభివృద్ధి ధ్యేయంగా శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పనిచేస్తూ బాపట్ల నియోజకవర్గం అభివృద్ధి బాటలో కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారని కర్లపాలెం టిడిపి నాయకులు ఏపూరి భూపతి రావు అన్నారు బుధవారం కర్లపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు కూటమి ప్రభుత్వములో అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న బాపట్ల ఎమ్మెల్యే గారిని చూసి మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ఓర్చుకోలేకపోతున్నారని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ విమర్శించారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు షేక్ కరిముల్లా మాట్లాడుతూ మరలా వచ్చేది కూడా కూటమి ప్రభుత్వమే అని అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేస్తారన్నారు. అబద్ధాలను వల్లించే వైసిపి నాయకులను





పేరలి అడవిలోకి తీసుకెళ్లిన వారు చెప్పే అబద్ధాల మాటలను వినలేక చెట్ల ఆకులు కూడా రాలిపోతాయనీ విమర్శించారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నాయకులు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నక్కల వెంకటస్వామి, చింతయపాలెం , బుద్ధం కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మద్దిబోయిన బుల్లియ, ముదునూరి రామరాజు, మాజీ సర్పంచ్ బొద్దుకూరి విజయ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కట్టా శ్రీనివాసరావు, నియోజకవర్గ తెలుగు యువత జనరల్ సెక్రటరీ పిట్టు తిరుమలరెడ్డి , మండల తెలుగు యువత అధ్యక్షులు ఆట్ల బాల శంకర రెడ్డి ,ఏడుకొండల రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు..

# మరుప్రోలువారిపాలెంలో నూతన అంగన్‌వాడీ భవనం ప్రారంభం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు





పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 1: బాపట్ల నియోజకవర్గ పరిధిలోని బాపట్ల మండలం మరుప్రోలువారిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ రోజు ప్రారంభించారు భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే అంగన్‌వాడీ కేంద్రం వెలుపల ఉన్న ప్లే-గ్రౌండ్‌లో చిన్నారులతో కలిసి సమయం గడిపారు. చిన్నారులు సీ-సాఊగుతుండగా, ఎమ్మెల్యే స్వయంగా వారిని ఉత్సాహపరిచారు. చిన్నపిల్లల నవ్వుల మధ్య సాగిన ఈ దృశ్యం అందరినీ ఆకట్టుకుంది. భవనం లోపల గోడలపై ఉన్న విద్యాపరమైన చిత్రాలను ఎమ్మెల్యే పరిశీలించారు. అంగన్‌వాడీ చిన్నారులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసి, వారితో కాసేపు ముచ్చటించారు. భవనం లోపల పిల్లలకు ఆహ్లాదకరంగా ఉ ండేలా వేసిన పెయింటింగ్స్ మరియు వసతుల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకుఅంగన్‌వాడీలే పునాది మరుప్రోలువారిపాలె గ్రామంలో అత్యాధునిక సౌకర్యాలతో, ఆకర్షణీయమైన రంగులతో ఈ భవనాన్ని నిర్మించడం ఆనందంగా ఉంది. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడంలో మరియు చిన్నారులకు నాణ్యమైన పునాది విద్యను అందించడంలో ఈ కేంద్రం కీలకంగా మారాలి. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు అధ్యక్షుడు,బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల ఆర్ డి ఓ గ్లోరియా, తాసిల్దార్ షాలిమా ,గ్రామ పార్టీ

అధ్యక్షుడు, దాసరి వెంకటేశ్వరావు,జనసేన నాయకులు విన్నకోట సురేష్,జనసేన మండల పార్టీ అధ్యక్షుడు దాసరి ఏసుబాబు,స్థానిక నాయకులు, అధికారులు, అంగన్‌వాడీ సూపర్వైజర్లు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏఐ 4 ఏపీ టెక్నాలజీతో గంటల్లోనే విద్యార్థినుల ఆచూకీ...ఎమ్మెల్యే గళ్లా మాధవి


గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 01. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మహిళల భద్రతకు ఆధునిక సాంకేతికత ఎంతగా దోహదపడుతోందో మరోసారి స్పష్టమైంది అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గుంటూరు నల్లచెరువు ప్రాంతానికి చెందిన ఒక విద్యార్థిని, పుల్లడిగుంటకు చెందిన మరో విద్యార్థిని మంగళవారం నాడు కనిపించకుండా పోవడంతో వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పందించి, బాధిత కుటుంబాలతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం లాలాపేట పోలీసులను ఫోన్ ద్వారా సంప్రదించి, వెంటనే కేసు నమోదు చేసి వేగవంతమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పోలీసులు తక్షణమే రంగంలోకి దిగి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఏఐ 4 ఏపీ సాంకేతికతను వినియోగించి, కేవలం గంటల వ్యవధిలోనే బందరు సమీపంలోని చిలకలపూడి ప్రాంతంలో విద్యార్థినుల ఆచూకీని పోలీసులు గుర్తించారు. వెంటనే పోలీసులు అక్కడికి





చేరుకుని విద్యార్థినులను సురక్షితంగా గుర్తించి, వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో బాధిత తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, పోలీసులకు మరియు ఎమ్మెల్యే గళ్ళా మాధవికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు హోం మంత్రి అనిత తీసుకొచ్చిన ఆధునిక టెక్నాలజీ వల్ల రాష్ట్రంలో మహిళలు, చిన్నారులు మరింత భద్రంగా ఉన్నారని కొనియాడారు. ప్రత్యేకంగా ఏఐ 4 ఏపీ టెక్నాలజీ ద్వారా నేరాలను వేగంగా గుర్తించడం, మిస్సింగ్ కేసులను త్వరితగతిన ఛేదించడం సాధ్యమవుతోందని, భవిష్యత్తులో ఈ సాంకేతికత మరింత విస్తృతంగా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. రాష్ట్రంలో మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని, ఇటువంటి ఘటనల్లో వేగంగా స్పందించే పోలీసు వ్యవస్థ, ఆధునిక సాంకేతికత కలయిక ప్రజలకు భరోసాను ఇస్తోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు...

# పెన్షన్ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ





పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 1:ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఎన్టీఆర్ భరోసా' పించన్ల పంపిణీ కార్యక్రమం బాపట్ల మండలం మరుప్రోలువారి పాలెం గ్రామంలో ఉత్సాహంగా సాగింది. బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వితంతువులు మరియు దివ్యాంగులకు పెన్షన్ నగదును అందజేస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాడి కష్టాన్ని తన కష్టంగా భావించి, అధికారంలోకి వచ్చిన మొదటి రోజే పెన్షన్ పెంపు ఫైలుపై సంతకం చేసిన అపర భగీరథుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కొనియాడారు. ఎన్నికల హామీ మేరకు పెంచిన పెన్షన్ మొత్తాన్ని లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి అందించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు అధ్యక్షుడు,బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల ఆర్ డి ఓ గ్లోరియా, తాసిల్దార్ సలీమా, గ్రామ పార్టీ అధ్యక్షుడు, దాసరి వెంకటేశ్వరావు,జనసేన నాయకులు విన్నకోట సురేష్,జనసేన మండల పార్టీ అధ్యక్షుడు దాసరి ఏసుబాబు, సచివాలయ సిబ్బంది మరియు పెద్ద ఎత్తున మహిళలు, లబ్ధిదారులు పాల్గొన్నారు. తమ వద్దకు నేరుగా వచ్చి పెన్షన్ అందించిన ఎమ్మెల్యే కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ పథకం నిరుపేదలకు కొండంత అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్:



పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 1: అమర్తలూరు మండల మోపర్రు గ్రామంలో బుధవారం నిర్వహించిన పేదల సేవలో కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. పక్షవాతంతో మంచానికే పరిమితమైన తాళ్లూరు వరప్రసాద్ కు దివ్యాంగుల పింఛన్ నగదును కలెక్టర్ అందజేశారు. కంచర్ల చంద్రలీలమ్మకు వృద్ధాప్య పింఛన్, కె. నాగమల్లేశ్వరి కి వితంతు పింఛన్, కె శాంతి కి వితంతు పింఛన్ నగదును కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు పింఛన్ పథకం నిరుపేదలకు ఎంతో ఆసరాగా ఉంటుందని కలెక్టర్ చెప్పారు. సమాజంలో నిరాదరణకు గురైన వారిని ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ పథకం కింద జిల్లాలో 1,82,358 మంది లబ్ధిదారులకు రూ.78.05 కోట్ల నగదు విడుదల అయ్యిందన్నారు. అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదు అందిస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి బి.సింగయ్య, ఆర్ డి ఓ శ్రీదేవి, డిపిఓ ప్రభాకర్ రావు, మండల ప్రత్యేక అధికారి జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వరరావు, డి ఎల్ డి ఓ పద్మ, తహసిల్దార్ నెహ్రూబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువ గా 365వ గాయత్రి హోమం



మహిళా సమాజం వారు ఈ హోమంలో పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేశారు

భట్టిప్రోలు, పెన్ పవర్ ఏప్రిల్, 01: మండల కేంద్రమైన భట్టిప్రోలు వేంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ హేమ వితలేశ్వర స్వామి వారి దేవస్థానంలో పరాభవ నామ సంవత్సర చైత్ర మాసము పౌర్ణమి సందర్భముగా బుధవారం ఉదయం 365 వ గాయత్రి హోమం కన్నుల పండువగ జరిగింది. విఘ్నములు తొలగుటకు మహాగణపతికి, కార్య సిద్ధికి ఆంజనేయ స్వామికి ఒక్కొక్కరికి 108 సార్లు చొప్పున గాయత్రి మంత్రంతో లోక కళ్యానార్థం హోమం నిర్వహించారు.కుర్ర వెంకట రామారావు ఆధ్వర్యంలో కౌతరపు పద్మావతి, పెనుగొండ నాగరాజ కుమారి, బొమ్మిశెట్టి శ్రీ వాణి మరియు గాయత్రీ పరివార్ సభ్యులు, బాలా త్రిపుర సుందరి

# బాలలకు బాగా చదువు చెప్పండి వారి ఉన్నత భవిష్యత్తుకు మార్గం వేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్:



పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 1:అమర్తలూరు మండలం మోపర్రు గ్రామంలో జిల్లా కలెక్టర్ బుధవారం విస్తృతంగా పర్యటించారు. పింఛన్ పంపిణీ కార్యక్రమానికి వచ్చిన కలెక్టర్ గుడిసెలలో నివాసముంటున్న లబ్ధిదారులకు వరాల జల్లు కురిపించారు. తక్షణమే ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద సదరు లబ్ధిదారులకు గృహాలు మంజూరు చేయాలని గృహ నిర్మాణ శాఖ పిడి ని ఆదేశించారు. ఆ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన పంచాయితీ నిధులను వెచ్చించి పైప్ లైన్ లు నిర్మించాలన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి తాగునీరు పుష్కలంగా సరఫరా చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. చదువు బాగా చెబుతున్నారా భోజనం పెడుతున్నారాఉపాధ్యాయులు కొడుతున్నార అంటూ చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. ఏయే పాఠాలు చెబుతున్నారు. అర్థమవుతున్నాయా అంటూ చిన్నారులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. పాఠశాలలోనే భోజనం చేస్తున్నారా అంటూ... విద్యార్థులను ప్రశ్నించారు. రుచిగా ఉంటున్నాయా, ఇక్కడిచ్చే భోజనం తింటున్నారా ఇంటి నుంచి బాక్స్ లు తెచ్చుకుంటున్నారా అంటూ మధ్యాహ్నం భోజనం పథకం అమలు తీరుపై ఆరా తీశారు. విద్యార్థులంతా ఇక్కడే తింటున్నామని కలెక్టర్కు బదులిచ్చారు. ప్రాథమిక పాఠశాల నిర్వహణ, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. పాఠశాల నిర్వహణలో సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు మంచి విద్యా బోధన అందిస్తే వారి భవిష్యత్తు బాగా ఉంటుందని సూచించారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల వండిపెట్టిన భోజనం, కోడిగుడ్లను పరిశీలించారు. చిన్నారులు వయసుకు తగినట్టుగా శారీరక, మానసిక, ఆరోగ్యంగా ఎదగాలంటే బలవర్ధకమైన పోషకాహారాలు అందించాలన్నారు. చంటి బిడ్డలను బాగా చూసుకోవాలని సూచించారు ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద మోపర్రు గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించారు. రూ.20 లక్షల నిధులతో నిర్మిస్తున్న మురికి నీటి కాల్వలు, రహదారులు, విద్యుత్ దీపాలు ఏర్పాటును పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలని ఆదేశించారు. మురికి కాల్వల నిర్మాణానికి నిధులు చాలక పోవడంతో పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలెక్టర్ 15వ ఆర్థిక సంఘం నిధులను కేటాయించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఎస్సీలు అధిక జనాభా ఉన్న గ్రామాలను మాత్రమే ప్రధానమంత్రి ఆదర్శ యోజన కింద ప్రభుత్వం ఎంపిక చేస్తోందన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన గేదెల షెడ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఆ పథకం కింద గేదెల షెడ్డు నిర్మించుకున్న పశుపోషకులతోను ఆయన మాట్లాడారు. ఆరు గేదెలతో జీవనోపాధి పొందుతున్నామని, ప్రభుత్వం ఈ పథకాన్ని వర్తింపజేయడం మాకెంతో మేలు జరిగిందని లబ్ధిదారులు కలెక్టర్ కు వివరించారు. ఎంతకాలం నుంచి గేదెలు పెంచుతున్నారు, ఎంత ఆదాయం వస్తుందని కలెక్టర్ ఆరా తీశారు శ్రీనిధి కింద రుణం పొంది జీవనం సాగిస్తున్న లేడీస్ టైలర్ రాజమ్మ దుకాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ కొంతసేపు దుకాణంలోనే కూర్చొని ఆమె జీవన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న రాజమ్మ ను డ్వాక్రా సంఘంలో చేర్చి జీవనోపాధికి శ్రీనిధి ద్వారా రూ.60 వేలు రుణం ఇప్పించామని డిఆర్డిఏ అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మూడు కుట్టు మిషన్లు కొనుగోలు చేసి వాటితో జీవనం సాగిస్తున్నట్లు ఆమె తెలిపారు. నా భర్త, ముగ్గురు పిల్లలకు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పడంతో పి ఎం ఈ జి పి కింద టెంట్ హౌస్, లైటింగ్ సెట్ యూనిట్ మంజూరు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ చెప్పారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, ఔషధాల నిల్వలను స్వయంగా పరిశీలించారు.

ఆయన వెంట రేపల్లె ఆర్ డి ఓ శ్రీదేవి, డి ఆర్ డి ఏ పి డి బి.సింగయ్య, డిపిఓ ప్రభాకర్ రావు, మండల ప్రత్యేక అధికారి జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వరరావు, తహసిల్దార్ నెహ్రూబాబు, తదితరులు ఉన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవానికి చరిత్రాత్మక ఘట్టం

## అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్సభ ఆమోదంపై మండల నాయకులు హర్షం



పెన్ పవర్ బెల్లంకొండ ఏప్రిల్1 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్సభ ఆమోదం తెలుగువారి ఆత్మగౌరవానికి చారిత్రాత్మక ఘట్టమని బెల్లంకొండ మండల కోర్ కమిటీ సభ్యులు వెన్న సీతారామరెడ్డి పేర్కొన్నారు. ఈ నిర్ణయం కేవలం పరిపాలనా చర్య మాత్రమే కాకుండా ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవానికి లభించిన చారిత్రాత్మక న్యాయమని ఆయన పేర్కొన్నారు.అమరావతి రాజధాని నిర్మాణం కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికీ ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని, రైతుల త్యాగాలు, ప్రజల ఆశలు, యువత భవిష్యత్తు ఇప్పుడు వాస్తవ రూపం దాల్చే దిశగా అడుగులు వేస్తున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మద్దతు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టుదల, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, మంత్రి నారా లోకేష్ కృషి వల్లే అమరావతి చట్టబద్ధత సాధ్యమైందని వెన్న స్పష్టం చేశారు. వారికి రాష్ట్ర ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. 2015లో భూ సమీకరణ పథకం ద్వారా 28 వేలకుపైగా రైతులు స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలకు పైగా భూమిని ఇచ్చి ప్రపంచంలోనే అరుదైన ప్రజా ఉద్యమానికి నాంది పలికారని ఆయన గుర్తు చేశారు. భూమి రైతుకు ఆస్తి మాత్రమే కాక భావోద్వేగమని, అయినప్పటికీ రాష్ట్ర భవిష్యత్తు కోసం వారు చేసిన త్యాగం అపూర్వమని కొనియాడారు. మూడు రాజధానుల ప్రతిపాదనతో గత ఐదేళ్లలో అమరావతి అభివృద్ధి తీవ్రంగా దెబ్బతిందని, పెట్టుబడులు తగ్గడం, నిర్మాణాలు ఆగిపోవడం, రైతులు ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని ఆయన విమర్శించారు. అయినప్పటికీ 1600 రోజులకు పైగా సాగిన రైతుల నిరసన పోరాటం అమరావతిపై ఉన్న ప్రజల నమ్మకాన్ని ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి అభివృద్ధి తిరిగి పట్టాలెక్కిందని, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిపాలనా భవనాల నిర్మాణం, జాతీయ స్థాయి సంస్థల ఏర్పాటుతో రాజధాని నిర్మాణం వేగంగా కొనసాగుతోందన్నారు. దీనివల్ల వేలాది మంది కార్మికులకు ఉపాధి లభిస్తుండగా, యువతకు భవిష్యత్తులో లక్షలాది ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయని తెలిపారు. అమరావతిని ప్రపంచ స్థాయి గ్రీన్ఫీల్డ్ రాజధానిగా తీర్చిదిద్దేందుకు కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నాయని, ఒకే రాజధాని -- సమగ్ర అభివృద్ధి అనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అమరావతి అభివృద్ధి చెందితేనే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు, అవకాశాలు చేరుతాయని పేర్కొన్నారు. అమరావతి శాశ్వత రాజధానిగా నిలవడం ద్వారా రాష్ట్ర చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని, గతంలో ఉన్న అనిశ్చితి, అనుమానాలకు ఇప్పుడు ముగింపు పలుకుతూ రాష్ట్రం అందమైన భవిష్యత్తు వైపు అడుగులు వేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆధునిక విజ్ఞానాన్నీ సద్వినియోగం చేసుకోవాలి... ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..







విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 01. రైతులు సంప్రదాయ పద్ధతులతో పాటు వినూత్న సాగు విధానాలను అనుసరించడం ద్వారా ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా సుస్థిర ఆదాయం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా నేల సారాన్ని కాపాడటమే కాకుండా, మనుషుల ఆరోగ్యానికి కూడా భరోసా కల్పించవచ్చని, ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ (పీఎండీఎస్) విధానాన్ని అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. బుధవారం నగరంలోని ఏపీఏవోఎస్ అసోసియేషన్ భవనంలో పీఎండీఎస్, ప్రకృతి సాగు విధానాలతో ఎల్ నినో మిటిగేషన్పై జరుగుతున్న జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొన్నారు. సాగు ఖర్చులు తగ్గించి వివిధ వాతావరణ పరిస్థితుల్లో రైతులకు సుస్థిర ఆదాయం సాధ్యం కావాలంటే పీఎండీఎస్, ట్రేసబిలిటీ, పార్టిసిపేటరీ గ్యారంటీ సిస్టమ్ (పీజీఎస్) సర్టిఫికేషన్ వంటివాటిపై దృష్టిసారించాలని.. వీటిని రైతులకు చేరువచేసేలా చేయిపట్టి నడిపించాలని సూచించారు. పీఎండీఎస్ ద్వారా ఉత్పత్తి అయ్యే పశుగ్రాసంతో పాలలో వెన్న శాతం పెరుగుతుందన్నారు. ఎల్ నినో పరిస్థితులపై అవగాహన కల్పించి.. ఆ పరిస్థితులను ఎదుర్కొనేలా సాగు విధానాలతో ప్రోత్సహించాలని సూచించారు. దీన్ని ఒక సవాలుగా స్వీకరించి, అధికారులు రైతులకు సరైన మార్గదర్శకాలు అందించాలని సూచించారు. వినూత్న సాగు విధానాల అమల్లో జిల్లాను నెం.1గా నిలపాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, సీనియర్ కన్సల్టెంట్ అరుణ, ఏటీఎంఏ పీడీ మాధవీలత, డీడీ వెంకటేశ్వరరావు, ఇన్ఛార్జ్ డీపీఎం గోపీచంద్, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు పాల్గొన్నారు....

# వర్షాకాలంలో దోమల వలన సంక్రమించే వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు...కమిషనర్ కె.మయూర్ అశోక్..



గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 01. డ్రోన్ ల ద్వారా యాంటీ లార్వా ఆపరేషన్లను నగరంలో వార్డ్ ల వారీగా సిద్ధం చేసిన యాక్షన్ ప్లాన్ మేరకు విస్తృతంగా చేపట్టాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ సిఎంఓహెచ్ ని ఆదేశించారు. బుధవారం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో సిఎంఓహెచ్, బయాలజిస్ట్, మారుత్ డ్రోన్స్ ప్రతినిధులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దోమల నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యల పై చర్చించి, తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డ్రోన్ల సామర్థ్యం, ఫ్యూయల్ కెపాసిటీ, పనితీరుని అడిగి తెలుసుకొని, మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించుటలో భాగంగా, దోమలను, వాటి లార్వాని అరికట్టుటకు రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ గా తొలుత 7 కార్పొరేషన్లలో యాంటి లార్వా యాక్టివిటీస్ నిర్వహించుటకు మారుత్ డ్రోన్స్ కు ఏజన్సీ కేటాయించిందన్నారు. సదరు ఏజన్సీ నగరంలో మురుగు నీరు నిలువ ఉన్న ఖాళీ స్థలాలు, చెరువులు, కుంటల్లో డ్రోన్స్ ద్వారా యాంటి లార్వా మందును స్ప్రే చేసి, దోమలను నివారిస్తారన్నారు. ఇప్పటికే నగరంలో 13 ప్రాంతాల్లో మస్కిటో ట్రాప్ మిషన్లను ఏర్పాటు చేశారని, 6 ప్రాంతాలలో మస్కిటో సెన్సార్లను ఏర్పాటు చేశారన్నారు. ఏటుకూరు ప్రాంతంలో డ్రోన్స్ ద్వారా యాంటి లార్వల్ యాక్టివిటీస్ ను ట్రయిల్ రన్ కూడా విజయవంతంగా నిర్వహించారన్నారు. నగరంలో ఏ ఏ ప్రాంతాలలో దోమలు అధికంగా ఉంటాయో గుర్తించి ఆయా ప్రాంతాలలో యాంటి లార్వాల్ యాక్టివిటీస్ నిర్వహించుటకు యాక్షన్ ప్లాన్ కూడా సిద్ధం చేశారన్నారు. డ్రోన్ టీం నగరంలోని అన్ని ప్రాంతాలలో యాంటి లార్వల్ యాక్టివిటీస్ ను నిర్వహించాలని, సదరు పనులను సిఎంఓహెచ్, బయాలజిస్ట్ లు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ రోజువారీ కార్యక్రమ నివేదికను తమకు అందించాలని ఆదేశించారు. సదరు సమావేశంలో సియంఓహెచ్ డాక్టర్ శాంతి కళ, బయాలజిస్ట్ శేషయ్య, మారుత్ డ్రోన్స్ ప్రతినిధి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు....

# నేతన్నల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది --ఎమ్మెల్యే ఆనంద బాబు





భట్టిప్రోలు, పెన్ పవర్ ఏప్రిల్, 01: నేతన్నల సంక్షేమానికి వారి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామంలో పద్మశాలియ కల్యాణ మండపం లో నిర్వహించిన ఎమ్మెల్యేలు పేదల సేవలో"కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వేమూరు ఎమ్మెల్యే, ఆనంద బాబు పాల్గొని నేతన్న కుటుంబాలను కలుసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్యుత్ పథకం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం చేనేత మరియు మరమగ్గాల కార్మికుల సంక్షేమానికి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్స్‌కు నెలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 93 వేల చేనేత కుటుంబాలు 11,488 మరమగ్గాల కేంద్రాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నాయని, ఒక్కో చేనేత కుటుంబానికి సంవత్సరానికి రూ 8,640 వరకు, మరమగ్గాల కేంద్రాలకు రూ 21,600 వరకు ఆదా కానుందని ఆనందబాబు వివరించారు. ఈ పథకం కోసం ప్రభుత్వం రూ 150 కోట్ల బడ్జెట్ విడుదల చేయడం,పెండింగ్ విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించడం వల్ల నేతన్నల ఆర్థిక పరిస్థితి మరింత బలపడుతుందని తెలిపారు. కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించి,నేత కార్మికులకు ఆదాయం పెరిగేలా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా, నాయకులు మాచర్ల నాగరాజు,దీపాల శివప్రసాద్,వి శేషు బాబు,బి మల్లికార్జున రావు,వేములపల్లి జగన్నాథరావు, జొన్నాదుల వెంకటేశ్వరరావు, పులిమి డోలా శివకుమార్, వామనపల్లి కోటేశ్వరరావు, కూటమి నాయకులు, చేనేత సంఘాల, విద్యుత్ శాఖ ప్రతినిధులు,గ్రామ పెద్దలు,కార్యకర్తలు మరియు నేతన్న కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

భట్టిప్రోలు పెన్ పవర్ ఏప్రిల్,, 01: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రతినెల ఒకటో తారీఖున వృద్ధులకు వికలాంగులకు పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం వేమూరు మండలం బూతుమల్లి గ్రామంలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు, ఈ సందర్భంగా పెన్షన్ దారుల ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే చేతుల మీదుగా పెన్షన్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీనే పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిరంతరాయంగా జరుగుతుందన్నారు ఒకటో తేదీన సెలవు దినం వస్తే ముందు రోజే అందించే కార్యక్రమాన్ని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు ప్రభుత్వం అందించే సంక్షేమ



కార్యక్రమాలను సద్వినియోగపరుచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్, తాసిల్దార్ సుశీల, గ్రామ సర్పంచ్ వేమూరి విజయలక్ష్మి,టిడిపి నాయకులు జొన్నగడ్డ విజయబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్, బొల్లె ముంత నాగరాజు పంచాయతీ కార్యదర్శి,వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో ప్రత్తిపాటి

## రూ.85 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను ప్రారంభించి, రూ.30 లక్షలతో వివిధ గ్రామాల్లో వేయనున్న సీసీరోడ్లకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి.

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 01: చిలకలూరిపేట : మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం పలు అభివృద్ధి పనులకు సంబంధించిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. యడ్లపాడు మండలం కొండవీడులో రూ.85 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రత్తిపాటి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. చిలకలూరిపేట మండలం కోమటినేని వారిపాలెంలోని ఎస్సీ కాలనీలో రూ.10 లక్షలతో, మద్దిరాలలో ముస్లిం బజార్ లో రూ.10 లక్షలతో, చెంగిజ్ ఖాన్ పేటలో రూ.10 లక్షలతో వేయనున్న సీసీ రోడ్లకు ఆయా గ్రామాల ప్రజలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం 3 గోకులం షెడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ నియోజకవర్గంలో చంద్రబాబు ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలికిందన్నారు. కొండవీడు కోటను పర్యాటక రంగాలు దేశం గర్వించే స్థానంలో నిలబెట్టే బాధ్యతతో ముందుకు వెళ్తున్నాం అని ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మద్దినేని సుబ్బారావు, కందిమల్ల రఘురామారావు,



మండల కార్యదర్శి జాకోబు రాజు, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, గంగా శ్రీనివాసరావు , టీడీపీ నాయకులు ముద్దన నాగేశ్వరరావు, పోపూరి వెంకయ్య, మద్దూరి శ్రీనివాస రెడ్డి, గంజి శ్రీనివాసరావు, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, మాలంపాటి సుబ్బారావు, పయ్యావుల సాంబశివరావు, గోరంట్ల నరసింహారావు, మన్నం శివయ్య, దేవదానం, మాలంపాటి ఉ మా, తులవ మాణిక్యారావు, విజయ్ భాస్కర్, అజారుద్దీన్, సిలర్, బిక్కు, హాఫీజ్ బెగ్, షేక్ షఫీ, అబ్జల్, పెద్దన్న, కేబుల్ బదేస, రామారావు, లోకేష్, సూరి, తులవ వెంకట్రావు, నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, ఎంపీడీవోలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకు జై! అమరావతి కి జై!!

## అమరావతికి చట్టబద్ధత : బాపట్లలో ఘనంగా పాలాభిషేకం

## మహిళా శక్తికి వందనం .. పాలకుల నిర్ణయానికి నీరాజనం






పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 1: అమరావతి రాజధాని పరిరక్షణ కోసం సాగించిన చారిత్రాత్మక ఉద్యమంలో అండగా నిలిచి, మొక్కవోని దీక్షతో విజయం సాధించిన మహిళా లోకానికి పాదాభివందనం చేస్తూ.. బాపట్ల పట్టణంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. అమరావతి రాజధానికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బిల్లును ఆమోదించడాన్ని స్వాగతిస్తూ బుధవారం బాపట్ల పట్టణంలోని 11వ వార్డు ఇందిరా నగర్‌లో తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు,11 వార్డు ఇంచార్జీ పసుమర్తి యల్లమంద ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు,నేతలు సంబరాలు నిర్వహించారు.


ముఖ్య విశేషాలు:

పాలాభిషేకంముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి శ్రీమతి నారా భువనేశ్వరికి అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాతృమూర్తి శ్రీమతి అంజనా దేవి చిత్రపటాలకు స్థానిక మహిళలు,వార్డు ప్రజలు భక్తిశ్రద్ధలతో పాలాభిషేకం చేశారు.మహిళా శక్తికి నీరాజనం రాజధాని ఉద్యమ సమయంలో అలుపెరగని పోరాటం చేసిన మహిళల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. మహిళల ఆశీస్సులు, అండదండల వల్లే ఈరోజు అమరావతి పునర్నిర్మాణం సాధ్యమవుతోందని వక్తలు కొనియాడారు. చట్టబద్ధతపై హర్షం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో అమరావతికి సంబంధించి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని, ఇది ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు భరోసానిస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పసుమర్తి యల్లమంద మాట్లాడుతూ, ఓ మహిళా నీకు వందనం అంటూ ఉద్యమకారిణులను గౌరవించుకోవడం మన బాధ్యత అని,అభివృద్ధి పథంలో అమరావతిని నిలబెట్టేందుకు చంద్రబాబు - పవన్ కళ్యాణ్ ద్వయం చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.గతంలో మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి బాపట్ల పార్లమెంట్ ఎస్సీ రిజర్వ్ అవ్వడం చరిత్రాత్మక దురదృష్టకరం అని చేసిన వ్యాఖ్యలను గుర్తుచేస్తూ దళితుడైన బాపట్ల ఎంపీ తన్నేటి కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో మూడు రాజధానాల నిర్ణయాన్ని అంతిమ సంస్కారాలు చేసి అమ్మ లాంటి అమరావతి శాశ్వత రాజధాని అని రాజ ముద్ర వేయించటానికి కృషి చేసిన ఎంపీ చరిత్రలో నిలిపోతారన్నారు.

వైసీపీ నేతలు ఇది గుర్తుపెట్టుకోవాలనీ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు ప్రముఖులు కుప్పాల నరసింహా రావు,ధూపాటి నరసింహా రావు, ధూపాటి ఏడుకొండలు,కాగిత రవి,ధూపాటి బుజ్జి,మహిళా సంఘాల ప్రతినిధులు వెంకటేశ్వరమ్మ,మాధవి,సౌజీ,రమాదేవి,కట్ట రాములమ్మ,మరియు ఇందిరా నగర్ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరావతికి తిరుగులేని చట్టబద్ధత రైతుల త్యాగానికి న్యాయం....ఎమ్మెల్యే గళ్హా మాధవి...

గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 01. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతిని ఏకైక రాజధానిగా చట్టబద్ధత కల్పించడం చారిత్రక నిర్ణయమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్హా మాధవి పేర్కొన్నారు. అమరావతి అభివృద్ధికి కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే గళ్హా మాధవి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అమరావతి కేవలం రాజధాని మాత్రమే కాకుండా, వేల సంవత్సరాల చరిత్ర, సంస్కృతి, నాగరికతకు ప్రతీకగా నిలుస్తుందని, 29 గ్రామాలకు చెందిన రైతులు సుమారు 29,000 ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇచ్చి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే గళ్హా మాధవి కొనియాడారు. రైతుల త్యాగం, మహిళల దీక్ష, ప్రజల విశ్వాసమే అమరావతి నిర్మాణానికి పునాది అని, గత ప్రభుత్వంలో అమరావతిని రాజకీయ ప్రయోజనాల కోసం మూడు భాగాలుగా విభజించడం వల్ల రాష్ట్రానికి చెందిన ఐదు సంవత్సరాల అమూల్యమైన కాలం వృథా అయిందని ఎమ్మెల్యే గళ్హా మాధవి విమర్శించారు. రైతులను అవమానించడం, ఉద్యమాలను అణచివేయడం వంటి ఘటనలు రాష్ట్ర చరిత్రలో మచ్చగా మిగిలిపోయాయని, 1631 రోజుల పోరాటం కేవలం ఉద్యమం మాత్రమే కాదు, అది ఆత్మగౌరవ యుద్ధమని ఎమ్మెల్యే గళ్హా మాధవి అభివర్ణించారు. రాజధాని అనేది ఎన్నికల కోసమో, తాత్కాలిక ప్రయోజనాల కోసమో కాదని, తరతరాల భవిష్యత్తు కోసం నిర్మించబడాల్సినదని ఎమ్మెల్యే గళ్హా మాధవి అన్నారు. అమరావతి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజిన్‌గా మారబోతుందని, ప్రస్తుతం రూ.56,000 కోట్లతో 91 కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులు అమలు దశలో ఉన్నాయని వివరించారు. పెట్టుబడులు రావాలంటే స్పష్టత, స్థిరత్వం అవసరమని, ఆ నమ్మకాన్ని



అమరావతి కల్పిస్తుందని ఆమె తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌కు ప్రధాని నరేంద్ర మోదీ మద్దతు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి బలంగా నిలుస్తున్నాయని అన్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , యువనేత నారా లోకేష్ కృషి అమరావతి నిర్మాణంలో కీలకమని అభినందించారు. అమరావతి నిర్మాణం రైతుల త్యాగానికి సమాధానం మాత్రమే కాకుండా, తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పొట్టిశ్రీరాములు త్యాగంతో ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రం, ఇప్పుడు రైతుల త్యాగంతో రాజధానిని నిర్మించుకుంటోందని, ఎన్ని సవాళ్లు ఎదురైనా తిరిగి లేచి నిలబడగల సత్తా తెలుగు ప్రజలకు ఉందని గర్వంగా పేర్కొన్నారు. పార్లమెంట్ సాక్షిగా అమరావతికి చట్టబద్ధత లభించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు....

# దివ్యాంగురాలి జీవితంలో వెలుగులు...ఎమ్మెల్యే నసీర్...





గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 01. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేని విధంగా ఓ దివ్యాంగురాలికి పింఛన్ మంజూరైంది. దివ్యాంగురాలి పరిస్థితి చూసి 18 ఏళ్లుగా సాయం కోసం తల్లిదండ్రులు చేస్తోన్న ప్రయత్నం ఎమ్మెల్యే నసీర్ కృషితో నెరవేరింది. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని మంగళదాస్ నగర్ కు చెందిన ఎనుముల కనకదుర్గ పుట్టుకతోనే కంటిచూపు చేతులు సరిగా లేకుండా జన్మించింది. ఆమె తల్లిదండ్రులు రామ శ్రీనివాస రెడ్డి, సత్య గోమేశ్వరి కూతురికి ఆధార్ కార్డు కోసం అన్ని కార్యాలయాల చుట్టూ తిరిగారు. ఫింగర్ ప్రింట్స్, ఐరిస్ లేకపోవడంతో ఆధార్ కార్డు లేదు. దీంతో దివ్యాంగ పింఛన్ కోసం 18 ఏళ్లుగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. కానీ ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ క్రమంలో మూడేళ్ల క్రితం బాలిక తండ్రి మరణించారు. ఆరు నెలల క్రితం స్థానిక కూటమి నాయకుల సాయంతో కనకదుర్గ తల్లి ఎమ్మెల్యే నసీర్ ను కలిశారు. బాలిక వేదనను చూసి ఎమ్మెల్యే నసీర్ చలించిపోయారు. ఎలాగైనా కనకదుర్గకు న్యాయం చేస్తామని, పింఛన్ వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే నసీర్ స్వయంగా కనకదుర్గ పరిస్థితిని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. సీఎం వెంటనే స్పందించి ఐరిస్, ఫింగర్ ప్రింట్ లేకుండా పింఛన్ అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో కనకదుర్గకు ఏప్రిల్ నుంచి పింఛన్ మంజూరైంది. బుధవారం మంగళదాస్ నగర్ వెళ్లిన ఎమ్మెల్యే నసీర్ కనకదుర్గకు స్వయంగా పింఛన్ పంపిణీ చేశారు. ఇంత కాలానికి తమ బిడ్డకు పింఛన్ అందేలా చేసిన ఎమ్మెల్యే నసీర్ కి కు, సీఎం చంద్రబాబు నాయుడు కి బాలిక తల్లిదండ్రులు రెండు చేతులు జోడించి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఎమ్మెల్యే నసీర్ మంగళ దాస్ నగర్, ప్రకాష్ నగర్ ప్రాంతాలలో కూటమి నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో జరుగుతోందని తెలిపారు రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడం గొప్ప పరిణామం అని పేర్కొన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మంజూరు చేయించడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు....

# ప్రజల మనిషి - ప్రగతి సారథి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో అభివృద్ధి పనుల జైత్రయాత్ర

నరసరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 01: పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం బుచ్చిపాపన్నపాలెం గ్రామంలో బుధవారం పండుగ వాతావరణం నెలకొంది. నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తో కలిసి గ్రామంలో పలు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేసి వారి ముఖాల్లో ఆనందం నింపారు. చిన్నారుల భవిష్యత్తు దృష్ట్యా ఆధునీకరించిన అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్‌తో కలిసి ఘనంగా ప్రారంభించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే స్వయంగా విద్యార్థులకు లెక్కలు బోధించి వారిలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం విద్యార్థులతో కలిసి కింద కూర్చుని నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి, భోజన నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులే దేశానికి వెన్నెముక



అనే భావనతో పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంప్‌ను సందర్శించి రైతులతో మమేకమయ్యారు. వారి సమస్యలను తెలుసుకుని తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# అమరావతి రాజధాని కాదు..భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పే ప్రజాస్వామ్య సౌధం : ప్రత్తిపాటి

**రాజకీయ విధ్వంసకుడు లిఖించిన నెత్తుటి చరిత్రకు ప్రతిరూపం అమరావతి : ప్రత్తిపాటి**

**చంద్రబాబు నిర్మిస్తున్నది కేవలం రాజధాని కాదు... ప్రపంచం గర్వించే ప్రజాస్వామ్య సౌధం : ప్రత్తిపాటి**

**అమరావతి చట్టబద్ధతకు ఆమోదం ప్రజల త్యాగాన్ని గౌరవించడమే : ప్రత్తిపాటి**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 01: చిలకలూరిపేట : అమరావతికి చట్టబద్ధత... తెలుగు ప్రజల భవిష్యత్ కు చెక్కుచెదరని భద్రత. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజలపై ఉన్నతరిగిపోని నిబద్ధత.. ప్రజాస్వామ్య పరిరక్షణ పట్ల దేశ పాలకులకున్న నిజమైన కృతజ్ఞత. కూటమిప్రభుత్వ అభివృద్ధికి అవసరమైన స్థిరత్వానికి చట్టబద్ధత. రైతుల హక్కులకు, మహిళల ఆశలకు, యువత లక్ష్యాలకు సమగ్ర ప్రతిఫలత. అమరావతి మా హక్కు.. మా భవిష్యత్. నా రాష్ట్ర ప్రజల హక్కుల ప్రతీక. భూములిచ్చిన రైతులతో పాటు.. రాష్ట్ర ప్రజల భవిష్యత్ ను కూటమి ప్రభుత్వం అమరావతిగా నిర్మిస్తోంది. అమరావతి కేవలం రాజధాని కాదు... 5 కోట్ల ప్రజల ఆశలు, ఆవేశాలు, ఆకాంక్షలు, ఆత్మగౌరవాల కలబోత. గత 12 ఏళ్లుగా రాష్ట్ర ప్రజలు అనుభవిస్తున్న మాటల్లో వర్ణించలేని హృదయవేదన. అమరావతి నగరం రైతుల చెమట.. మహిళల కన్నీరు.. ప్రజల కలలతో నిర్మితమవుతోందనేది జగమెరిగిన సత్యం.. జగన్ఎప్పటికీ గుర్తించలేని కఠోర వాస్తవం. అలాంటి విశ్వ నగరానికి చట్టబద్ధతతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. ధర్మం, న్యాయం, చట్టం ప్రజల వైపే ఉన్నాయని చాటి చెప్పాయి. అమరావతి చట్టబద్ధతకు ఆమోదం ప్రజల త్యాగాన్ని గౌరవించడమే. చంద్రబాబు అమరావతిని మాత్రమే నిర్మించడం లేదు.. ప్రపంచం గర్వించే, రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడించే గొప్ప ప్రజాస్వామ్య సౌధాన్ని నిర్మిస్తున్నారు. రాజకీయ విధ్వంసకుడి రక్త చరిత్రకు మరో రూపం..అమరావతి విధ్వంసం లక్ష్యంగా సాగిన జగన్ పాలన... 5 కోట్ల ప్రజలకు మిగిల్చిన నెత్తుటి గాయాలకు సజీవ సాక్ష్యం. మహిళల మానప్రాణాలపై రాక్షసమూకలు వేసిన అభాండాలు, అపనిందలకు, వాటిని ఎదుర్కొన్న వారి పోరాటపటిమకు ప్రతిరూపం.. త్యాగధనులైన భూమిపుత్రుల నెత్తుటి సిరాతో స్వార్థపరుడైన రాజకీయ విధ్వంసకుడు లిఖించిన రక్తచరిత్రకు మరో రూపం మా అమరావతి.

అమరావతిపై జగన్ వైఖరి.. ఏటి మల్లన్న, బోడిమల్లన్న తీరుగా ఉంది..

అధికారంలో ఉన్నప్పుడు పలురకాలుగా.. ప్రజల చేతిలో భంగపడ్డాక మరో తీరుగా మాట్లాడటం పచ్చి అవకాశవాది, అసృతవాది.. అవినీతిపరుడైన జగన్ కే చెల్లింది. అమరావతిపై జగన్ చెప్పే కట్టుకథల్ని ప్రజలు ఎప్పటికీ విశ్వసించరు. ప్రజా రాజధానిపై ఆయన వైఖరి ముమ్మాటికీ ఏటిమల్లన్న..బోడి మల్లన్న తీరుగానే ఉంది. కేంద్రం అమరావతికి చట్టబద్ధత కల్పించినందునే జగన్ రాజధానిపై గతంలో పాడిన రాగాన్నే కాస్త మార్చి పాడుతున్నాడు.

నాడు జగన్ కు ప్లాన్ లు.. ప్రతిపాదనలు గుర్తురాలేదా?



అమరావతి నిర్మాణంపై ఇప్పుడు ప్లాన్ లు.. ప్రతిపాదనలు అంటున్న జగన్ ఐదేళ్లపాటు.. ప్రజల ఆకాంక్షల్ని ఎందుకు పట్టించుకోలేదు? రైతుల త్యాగాల్ని అపహాస్యం చేసి, వారిని చిత్రహింసలకు గురిచేసినప్పుడు జగన్ కు రాజధాని ప్రణాళికలు గుర్తురాలేదా? గతప్రభుత్వం రాజధాని రైతులకు కేటాయించిన ప్లాట్లను ఇతరులకు కేటాయించడమేనా జగన్ దూరదృష్టి చర్య? రాజధాని ప్రాంత మహిళల్ని వేశ్యలతో పోల్చిన సంస్కార హీనులు.. నేడు అమరావతికి అనుకూలమంటూ సన్నాయి నొక్కులు నొక్కడం సిగ్గుచేటు. అవినీతి, అధికారం, దోపిడీ, ధన దాహాలపై తప్ప, మరే అంశంపైనా జగన్ కు స్పష్టత లేదనే నిజం ప్రజలు గ్రహించాలి. అమరావతి నిర్మాణ ఖ్యాతిని తనదిగా చెప్పుకునేందుకే మాజీసీఎం 'జగన్నా'టకాలు మొదలెట్టాడు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# చిలకలూరిపేట మున్సిపాలిటీలో ఆస్తి పన్ను వసూళ్లు రికార్డు స్థాయిలో

**గత ఏడాదితో పోల్చితే 53 లక్షలు అధికం -- మొబైల్ కౌంటర్లకు విశేష స్పందన**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 01: చిలకలూరిపేట : పట్టణ అభివృద్ధికి కీలకమైన ఆస్తి పన్ను వసూళ్లలో చిలకలూరిపేట పురపాలక సంఘం ఈ ఆర్థిక సంవత్సరంలో గణనీయమైన పురోగతి సాధించింది. మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు ఆదేశాల మేరకు అధికారులు చేపట్టిన ప్రత్యేక చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఇప్పటివరకు సుమారు ?10.40 కోట్లు వసూలు చేయగా, ఇది గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే ?53 లక్షలు అధికం కావడం విశేషం. కేంద్ర ఆర్థిక సంఘం నిధుల సమీకరణతో పాటు పట్టణంలో మెరుగైన పౌర సేవలు అందించాలనే లక్ష్యంతో అధికారులు పన్ను వసూళ్లపై దృష్టి సారించారు.

మొబైల్ కౌంటర్లతో సౌలభ్యం -- వసూళ్లలో పెరుగుదల

పన్ను చెల్లింపుదారులకు సౌకర్యంగా ఉండేలా ప్రవేశపెట్టిన మొబైల్ కౌంటర్




వాహనాలు మంచి స్పందన పొందుతున్నాయి. ఈ వాహనాల ద్వారా మాత్రమే సుమారు ?35 నుంచి ?40 లక్షల వరకు పన్ను వసూలు కావడం విశేషం. ప్రజలు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఇంటి వద్దే పన్ను చెల్లించి వెంటనే రసీదు పొందుతున్నారు.

అధికారుల సమన్వయంతో లక్ష్య సాధన

రెవిన్యూ ఆఫీసర్ సుబ్బారావు, ఆర్.ఐలు గిరిబాబు, అబ్దుల్ ఖాదర్ తదితరులు సమన్వయంతో పనిచేస్తూ వసూళ్లలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా సిబ్బంది ప్రజల్లో అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు.

మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతులు మెరుగుపడాలంటే ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా వసూళ్లను వేగవంతం చేసేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

# కోటప్పకొండ వేద పాఠశాలలో విద్యార్థుల అస్వస్థత -- భోజనం నాణ్యతపై అనుమానాలు, డీహైడ్రేషన్ కారణమా

నరసరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 01: కోటప్పకొండ వేద పాఠశాలలో చదువుతున్న పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోమవారం మధ్యాహ్నం భోజనం చేసిన కొద్ది సేపటికే సుమారు 12 మంది విద్యార్థులు వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థుల పరిస్థితిని గమనించిన పాఠశాల అధికారులు వెంటనే వైద్యాధికారులకు సమాచారం అందించారు. అస్వస్థతకు గురైన వారిలో ముగ్గురు విద్యార్థులను మెరుగైన చికిత్స కోసం నరసరావుపేటలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై స్పందించిన కోటప్పకొండ పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ మమతప్రియ మాట్లాడుతూ,




విద్యార్థులు గ్యాస్ట్రిక్ సమస్యలు మరియు డీహైడ్రేషన్ కారణంగా అస్వస్థతకు గురై ఉండొచ్చని తెలిపారు. భోజనం సరిగా ఉడకకపోవడం కూడా ఒక కారణంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. వేద పాఠశాల అధ్యాపకులు కూడా డీహైడ్రేషన్ వల్లే ఈ సమస్య తలెత్తినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభావిత విద్యార్థులకు అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నామని, ఎటువంటి ఆందోళన అవసరం లేదని పాఠశాల యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకునేందుకు సంబంధిత అధికారులు విచారణ చేపట్టారు.

# దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సామాజిక పించన్లు : ప్రత్తిపాటి

**చంద్రబాబు నాయకత్వమంటేనే ప్రజలకు నిత్య సంతోషం.. ప్రతి రోజూ సంక్షేమం.**

**అవకాశవాదులకు అవకాశమిచ్చినందునే ప్రజలు ఐదేళ్లు ఎంతో నష్టపోయారు.**

**సమస్యలు పరిష్కరించే ప్రభుత్వాన్ని, నాయకుల్ని ప్రజలు విశ్వసించాలి.**

**ప్రపంచంలో ఏ దేశంలో, ఏ రాష్ట్రంలో లేనివిధంగా ప్రతి కుటుంబానికి చంద్రబాబు తిరుగులేని సంక్షేమాన్ని అందిస్తున్నారు.**

**దొంగల్ని నమ్మితే తాత్కాలిక ప్రయోజనం.. శాశ్వత నష్టం.**

**పలు వార్డులు, గ్రామాల్లో పింఛన్లు పంపిణీ చేసిన ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 01: చిలకలూరిపేట : చంద్రబాబు నాయకత్వంలో ప్రజలకు నిత్య సంతోషం.. ప్రతి రోజూ సంక్షేమమే అని, రాష్ట్రంలో మంచి పాలకులు ఉంటేనే ప్రజలు సమస్యలు పరిష్కారమై, వారికి కావాల్సినవన్నీ సకాలంలో అందుతాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం ఆయన పట్టణంలోని 9, 10, 32 వార్డులతో పాటు, చిలకలూరిపేట మండలం కోమటినేనివారిపాలెం.. మద్దిరాల, యడ్లపాడు మండలం కొండవీడు, చెంగిజ్ ఖాన్ పేట గ్రామాల్లో పేదలసేవలో కార్యక్రమంలో పాల్గొని, లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తుల్ని ఉద్దేశించి, మీడియావారితో మాట్లాడారు.

చంద్రబాబుది తిరుగులేని సంక్షేమం..

కూటమిప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకం ఏమాత్రం వమ్ముకాలేదని, దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతినెలా రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకు వివిధ వర్గాలకు అందిస్తున్న పింఛన్లే అందుకు నిదర్శనమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో, ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి మనిషికి, ప్రతి కుటుంబానికి చంద్రబాబు తిరుగులేని సంక్షేమం అందిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. తమకు అండగా ఉంటూ తమసమస్యల్ని పరిష్కరించే ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులపై ప్రజలు నమ్మకం, విశ్వాసం ఉంచాలని సూచించారు. ప్రజలు గతంలో అవకాశవాదుల్ని నమ్మి మోసపోయారని, దొంగల్ని పాలకుల్ని చేసినందుకు రాష్ట్రము, ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. అటువంటి నిర్ణయాలు భవిష్యత్ లో పునరావృతం కాకూడదని, తాత్కాలిక లబ్ధికోసం శాశ్వతంగా కష్టాల్ని కొనితెచ్చుకోవద్దని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు



జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మద్దినేని సుబ్బారావు, కందిమల్ల రఘురామారావు, బత్తినేని శ్రీనివాసరావు , పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల కార్యదర్శి జాకోబు రాజు, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, గంగా శ్రీనివాసరావు , బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, ముద్దన నాగేశ్వరరావు, పోపురి వెంకయ్య, మద్దూరి శ్రీనివాస రెడ్డి, ముల్లా కరీముల్లా, అమరా రమాదేవి, గంజి శ్రీనివాసరావు, బేరింగ్ మౌలాలి, షేక్ అజారుద్దీన్, రాములు నాయక్, మస్తాన్ వలి, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, మాలంపాటి సుబ్బారావు, పయ్యావుల సాంబశివరావు, గోరంట్ల నరసింహారావు, మన్నం శివయ్య, దేవదానం, మాలంపాటి ఉమా, తులవ మాణిక్యారావు, విజయ్ భాస్కర్, అజారుద్దీన్, సిలర్, బిక్కు, హఫీజ్ బెగ్, షేక్ షఫీ, అబ్జల్, పెద్దన్న, కేబుల్ బదేస, రామారావు, లోకేష్, సూరి, తులవ వెంకట్రావు, నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, ఎంపీడీవోలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మగ్గాలకు ఉచిత విద్యుత్... కొత్త వెలుగుల దిశగా నేతన్నల భవిష్యత్ : ప్రత్తిపాటి

**పవర్ లూమ్స్ కు నెలకు 500 యూనిట్లు,**

**హ్యాండ్ లూమ్స్ కు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్**

**అందించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై నేతన్నల్లో హర్షాతిరేకాలు.**





చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 01: చిలకలూరిపేట : నేతన్నల జీవితాల్లో కూటమి ప్రభుత్వం కొత్త వెలుగులు నింపిందని, హ్యాండ్ లూమ్స్ కు (చేతి మగ్గాలు) నెలకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్ (మరమగ్గాలు) కు నెలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామన్న యువగళం హామీని మంత్రి నారా లోకేశ్ నెరవేర్చాడని, ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని 1.05 లక్షల చేనేత కుటుంబాలకు లబ్ధి కలగనుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ అందిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ, స్థానిక నేతన్నలు బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సభలో ప్రత్తిపాటి మాట్లాడారు.

ఆర్థిక భారం తగ్గడంతో పాటు.. సాంప్రదాయ చేనేతకు ఊతం

చంద్రబాబు నాయకత్వంలోని కూటమిప్రభుత్వ తీసుకున్న ఈ నిర్ణయంతో చేనేత కార్మికులకు ఆర్థిక భారం తగ్గుతుందని ప్రత్తిపాటి చెప్పారు. నెలకు 200 యూనిట్లు, 500 యూనిట్ల ఉచిత విద్యుత్ వ్యయం తగ్గినందున కార్మికులు పనితీరు మెరుగుపడుతుందన్నారు. ముఖ్యంగా సాంప్రదాయ చేనేత వర్గాలకు ఈ నిర్ణయం ఊతంగా నిలుస్తుందన్నారు.

నేతన్నల సంక్షేమమే కూటమిప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గంలో చేతి మగ్గాలు 93 వేలుంటే, పవర్ లూమ్స్ 11,458 వరకు ఉన్నాయని, చేతి మగ్గాలకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్ కు 500యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అందిస్తోందన్నారు. నేతన్నల సంక్షేమమే లక్ష్యంగా కూటమిప్రభుత్వం వారికి రాయితీపై రుణాలు, యాంత్రీకరణ పరికరాలను కూడా సమకూరుస్తోందన్నారు. ఉచిత విద్యుత్ పొందడానికి అర్హత ఉన్న నేతన్నలు తమ వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ప్రయోజనాలు పొందవచ్చని ప్రత్తిపాటి సూచించారు. మగ్గాలకు ఉచిత విద్యుత్ అందించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై నేతకుటుంబాల్లో హార్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్,పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు ఇనగంటి జగదీష్, క్లస్టర్ ఇంచార్జీలు మద్దిబోయిన శివ, గంజి శ్రీనివాసరావు, బేరింగ్ మౌలాలి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, టీడీపీ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా, లబ్ధిదారులకు కొండంత ఆసరా

**కూటమి ప్రభుత్వంలో పేదల ముంగిటకే పాలన**

**తెల్లవారుజామునే ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

నరసరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 01: ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక, సంక్షేమ పథకాలు ప్రజల దరికి చేరుతున్నాయి. అందులో భాగంగా, నరసరావుపేట నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగలా నిర్వహించబడింది. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారులకు భరోసా కల్పించారు. ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా భావించే ఎమ్మెల్యే, తెల్లవారుజామున లబ్ధిదారుల ఇళ్లకు చేరుకున్నారు. చిమ్మచీకటిలోనూ చిరునవ్వుతో ప్రజల తలుపు తట్టి, ఎన్టీఆర్ భరోసా పింఛన్లను నేరుగా వారి చేతుల్లో పెట్టారు. కూటమి ప్రభుత్వం అంటే మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వమని ఆయన ఈ సందర్భంగా నిరూపించారు. ఎమ్మెల్యే పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. 11వ వార్డు ప్రకాష్ నగర్ లో ఇక్కడ ఇంటింటికీ తిరిగి వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు అందజేశారు. 6వ వార్డు బాబాపేట పరిధిలో పర్యటించి, ప్రభుత్వ సహాయం అందుతున్న తీరును పర్యవేక్షించారు. 32వ వార్డు బరంపేట నందు లబ్ధిదారులతో ముచ్చటించి, కూటమి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను వివరించారు. (ఎస్.ఆర్.కే.టి) కాలనీ వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నిరాడంబరత అందరినీ ఆకట్టుకుంది. కాలనీ ప్రజలతో కలిసి మమేకమైన ఆయన, స్వయంగా ఆటో నడిపి సామాన్య ప్రజల పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఒక డాక్టర్‌గా, ఎమ్మెల్యేగా ఉన్నత స్థాయిలో ఉన్నా, సామాన్యుడిలా ప్రజల మధ్యకు వెళ్లడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద



బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు లోకేష్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల కష్టాలను తీర్చే ప్రభుత్వమని పేర్కొన్నారు. గతంలో ప్రజలు ఇబ్బందులు పడేవారని, కానీ నేడు గౌరవప్రదంగా వారి ఇంటి వద్దకే వచ్చి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం హయాంలో నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన మొదటి ప్రాధాన్యతని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వార్డు ఇన్చార్జిలు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నేతన్నలకు ఆర్థిక భరోసాగా..

కృష్ణా : పెన్ పవర్, ఏప్రిల్, 01 రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్యుత్ పథకం నేతన్నల ఆర్థిక భరోసాకు ఎంతగానో దోహదపడుతుందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం మంత్రి ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ లతో కలిసి నగరంలోని 29వ డివిజన్ చింతగుంటపాలెంలో పర్యటించి ఐదుగురు చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించే ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. మంత్రి మగ్గం గుంతలో కూర్చుని మగ్గం నేశారు. ధ్రువీకరణ పత్రాలు అందుకున్న వారిలో పృద్వి వెంకటేశ్వరరావు, ఎర్ర రామలింగేశ్వరరావు, ఆకురాత సులోచన, భూసం లత, ఉమ్మిటి మహేశ్వరరావు ఉన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ఏప్రిల్ 1వ తేదీ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు. చేనేత, మరమగ్గాల రంగాలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు.

# మారనున్న రిజర్వడ్ నియోజకవర్గాలు

**విశాఖపట్టణం, ఏప్రిల్ 1, పెన్ పవర్:** లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాలని పునర్విభజించాలని.. వాటి సంఖ్య 50శాతం పెంచాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో.. ఏపీలో భౌగోళికంగా, రాజకీయంగా కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయ్. 50 శాతం సీట్లు పెంచాలని కేంద్రం తీసుకున్న నిర్ణయంతో.. రాష్ట్రంలో అసెంబ్లీ సీట్ల సంఖ్య 263కి పెరుగుతుంది. నియోజకవర్గాల పునర్విభజన కారణంగా.. ఏకంగా 88 అసెంబ్లీ స్థానాలు పెరగడంతో.. యువత, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చట్టసభల్లో మరింత ప్రాతినిధ్యం పెరుగుతుంది. కొత్త నాయకత్వం అభివృద్ధి చెందుతుంది. చదువుకున్న యువత రాజకీయాల్లోకి వచ్చేందుకు ఈ పరిణామం ఉపయోగపడుతుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. ఎమ్మెల్యేల సంఖ్య పెరిగితే.. దానికి తగినట్లుగా శాసన మండలిలోనూ సభ్యుల సంఖ్య పెరుగుతుంది. నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం పట్టుదలతో ఉన్నాయ్.నియోజకవర్గాల పునర్విభజన అనేది ఇప్పుడు తీవ్ర ఉత్కంఠకు దారి తీస్తోంది. కొత్తగా 88 నియోజకవర్గాలు ఏర్పాటు చేస్తారనే ప్రచారంతో.. రాష్ట్రంలో రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయ్. మరీ ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ స్థానాల్లో జరగబోయే మార్పులపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. ఆయా వర్గాలకు కొత్తగా రిజర్వ్ అయ్యే నియోజకవర్గాలపై.. ఇప్పటి నుంచే లెక్కలు కనిపిస్తున్నాయ్. యాడ్ అయ్యేది ఏంటి.. కోల్పోయేది ఏంటంటూ అంచనాలు వేసుకుంటున్నారు మరికొందరు నేతలు. ప్రస్తుతం చట్టసభల్లో

ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 7 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. ఏపీలో 175 అసెంబ్లీ స్థానాల్లో.. మొత్తం 36 ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాలుగా ప్రకటించారు. ఇందులో 29 ఎస్సీలకు.. 7ఎస్టీలకు రిజర్వ్ చేశారు. ఐతే ఇప్పుడు డీలిమిటేషన్‌తో నియోజకవర్గాలు పెరిగితే.. రిజర్వ్‌డ్ స్థానాలు కూడా పెరుగుతాయ్.ఏపీలో మొత్తం అసెంబ్లీ స్థానాలు 263కు చేరితే.. ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలు కూడా రెట్టింపు అయ్యే అవకాశం ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ చట్ట ప్రకారం.. డీలిమిటేషన్ తర్వాత.. ఎస్సీలకు దాదాపు 45 స్థానాలు.. ఎస్టీలకు 12 స్థానాలు రిజర్వ్ అయ్యే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. ప్రస్తుతం ఎస్సీలకు రిజర్వు చేసిన స్థానాలు.. దాదాపు ప్రతి జిల్లాలో ఉండగా.. గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో రెండేసి స్థానాలు కేటాయించారు. ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాలు ఎక్కువగా ఉత్తరాంధ్రకే పరిమితం చేశారు. పోలవరం జిల్లా పరిధిలోని రంపచోడవరం తప్ప.. మిగిలిన ఆరు ఎస్టీ నియోజకవర్గాలు ఉత్తరాంధ్రలోని పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లా పరిధిలోనే ఉన్నాయ్. ఇక అరకు పార్లమెంటు నియోజకవర్గానికి ఎస్టీలకు కేటాయించారు. ఐతే ఇప్పుడు డీలిమిటేషన్ ప్రతిపాదనలతో.. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో

భారీ మార్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయ్.ఆంధ్రప్రదేశ్ పర్యాటకంఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలను ఆశిస్తున్న వాళ్లు.. ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యేలుగా ఉన్న వాళ్లు.. డీలిమిటేషన్ పరిణామాలతో తీవ్ర ఉత్కంఠ అనుభవిస్తున్న పరిస్థితి. కొత్తగా 88 స్థానాలు రాబోతుండడంతో.. నియోజకవర్గాల ముఖచిత్రం పూర్తిగా మారిపోవడం ఖాయంగా కనిపిస్తోంది. దీంతో నేతలు తమ అనువైన నియోజకవర్గాల ఏర్పాటు కోసం లెక్కలు వేసుకుంటున్నారు. తమకు పట్టున్న ప్రాంతాలను రిజర్వేషన్ కేటగిరీలో పెట్టడాన్ని జీర్ణించుకోలేకపోతున్న కొందరు సీనియర్ నేతలు.. ఇప్పుడు తమ నియోజవర్గాన్ని రిజర్వేషన్ కేటగిరీ నుంచి తప్పించి జనరల్ చేసుకోవాలని.. ముందు నుంచే పావులు కదుపుతున్నారట. ఏమైనా.. నియోజకవర్గాల పునర్విభజన మొదలైతే.. రాబోయే రోజుల్లో రాజకీయం సరికొత్త మలుపులు తీసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ. వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## వైసీపీ క్రెడిట్ వార్...



కడప, ఏప్రిల్ 1, ( పెన్ పవర్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమై రెండేళ్లు అవుతోంది. కానీ ఇప్పుడు రాష్ట్రంలో ఏ ప్రాజెక్టులు పూర్తయినా.. కొత్తవి వస్తున్నా.. అవి తమ క్రెడిట్ అన్నట్టు వ్యవహరిస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. తిరిగి క్రెడిట్ చోరీ అంటూ కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడుతోంది. మొన్నటి వరకు జగన్మోహన్ రెడ్డి తాము చేసింది చెప్పుకోలేదని చెబుతున్నారు. ఇప్పుడు ఇదిగో మేం చేసాం అంటూ కొత్త పల్లవి అందుకుంటున్నారు. తాజాగా శ్రీకాకుళం జిల్లాలో ఛలో మూలపేట పోర్ట్ అంటూ సౌండ్ చేసింది వైసిపి. టెక్కలి నియోజకవర్గ పరిధిలో నిర్మిస్తున్న ఈ పోర్టు నిర్మాణం తుది దశకు చేరుకుంది. కానీ తమ ప్రభుత్వ హయాంలోనే నిర్మాణం జరిగింది అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కొత్త వాదనను తెస్తోంది. తమ హయాంలోనే 70 శాతం పనులు జరిగాయని.. తమకి క్రెడిట్ ఇవ్వాలని కోరుతోంది. నిన్ననే ఆ పోర్టు వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి వైసిపి నాయకులు గట్టిగానే సౌండ్ చేశారు.2023లో ఈ పోర్టు పనులను ప్రారంభించింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. అక్కడకు ఏడాది కాలంలోనే ఎన్నికలు వచ్చాయి. అయితే తాము దిగిపోయే నాటికి 70% పనులు పూర్తి చేశామని చెబుతోంది ఆ పార్టీ. ఏడాది కాలంలో 70 శాతం పనులు చేస్తే.. ఈ రెండేళ్ల కాలంలో 30% పనులు జరిగాయా అనే ప్రశ్న వినిపిస్తోంది. పైగా వైసీపీ హయాంకంటే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే పనులు వేగవంతం అయ్యాయన్న వాదన ఉంది. కానీ వైసీపీ ఆలోచన అదికాదు. ఈ పోర్టు నిర్మాణంలో తమ పార్టీ ముద్ర ఉండాలని బలంగా కోరుకుంటుంది. పైగా అదనపు భూసేకరణ అనే అంశం తెరపైకి వస్తే దానిని పట్టుకొని పోరాటం చేయాలని చూస్తోంది. తద్వారా టెక్కలి నియోజకవర్గంలో పాటు శ్రీకాకుళం జిల్లాలో పట్టు పెంచుకోవాలని భావిస్తోంది. అందుకే ఉత్తరాంధ్ర నుంచి వైసిపి నేతలంతా ఈ కార్యక్రమానికి కదలి వచ్చారు.ప్రస్తుతం మూలపేట పోర్టు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. దాదాపు తుది దశకు చేరుకుంటున్నాయి. ఈ ఏడాది నవంబర్ నాటికి నిర్మాణ పనులు పూర్తిచేసి పోర్టు ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. వచ్చే నెలలో ట్రయల్ రన్ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ సమాచారంతోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. సాధారణంగా ఏదైనా ప్రాజెక్టు పూర్తయ్యాక క్రెడిట్ కోసం ప్రయత్నిస్తుంటారు. కానీ ప్రాజెక్టు ప్రారంభానికి ముందే భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం ద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఇది మా వల్లే సాధ్యం అయింది అని ప్రజల్లోకి సంకేతాలు పంపించగలిగింది. అయితే దీనిని కూటమి ధీటుగానే బదులిస్తోంది. ఈ క్రెడిట్ ఆరాటాన్ని ప్రజలు పట్టించుకోరని తేల్చి చెబుతోంది.

## నిఘా కళ్లలో అమరావతి



**గుంటూరు, ఏప్రిల్ 1, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతంలో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. రాజధాని నగర పరిధిలో భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తూ గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కీలక ప్రకటన విడుదల చేశారు. రాజధాని ప్రాంతంలో ఇటీవల జరుగుతున్న కొన్ని అవాంఛనీయ ఘటనలు, అమరావతి నిర్మాణం తిరిగి ఊపందుకుంటున్న వేళ విద్రోహక శక్తులు తలదూర్చకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ హై అలర్ట్ ప్రకటించినట్టు తెలుస్తోంది. ఈ భద్రతా వ్యూహంలో భాగంగా తక్షణమే అమలులోకి వచ్చేలా ఆరు ప్రధాన ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. కేవలం పగటిపూట మాత్రమే కాకుండా రాత్రి సమయంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరంతరం నిఘా ఏర్పాటు చేయడం ఈ కొత్త ప్రోటోకాల్ ప్రధాన ఉద్దేశం. రాజధాని లోపలికి వచ్చే, బయటకు వెళ్లే ప్రతి వాహనాన్ని తనిఖీ చేసేందుకు 6 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. దీని వల్ల అనుమానితుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించే అవకాశం ఉంటుంది. ఆధునిక సాంకేతికతను జోడించి, రాత్రి సమయాల్లో క్షేత్రస్థాయిలో పోలీసులు వెళ్లలేని ప్రాంతాలను సైతం గమనించేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నారు. ఈ డ్రోన్ కెమెరాలు నిరంతరం ఆకాశం నుంచి నిఘా వేసి, అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే కంట్రోల్ రూమ్‌ను అప్రమత్తం చేస్తాయి. పోలీసు వాహనాలు నిరంతరం రాజధాని రహదారులపై గస్తీ తిరుగుతూ ఉంటాయి. ఇది నేరస్తుల్లో భయం కలిగించడమే కాకుండా, స్థానికుల్లో, నిర్మాణ పనుల్లో ఉన్న కార్మికుల్లో భద్రతా భావాన్ని కల్పిస్తుంది. అమరావతిలో ప్రస్తుతం అనేక నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆయా నిర్మాణ సంస్థలకు ఎస్పీ వకుల్ జిందాల్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాజధాని ఆస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత కేవలం పోలీసులదే కాదని, సంబంధిత సంస్థలు కూడా సహకరించాలని పోలీసులు పేర్కొన్నారు.ప్రతి నిర్మాణ ప్రాంగణంలో హైడెఫినిషన్ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలి.

నిర్మాణ సంస్థలు తమ సొంత సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకొని, పగలు, రాత్రి వేళల్లో గస్తీ కాయాలి. నిర్మాణ సమయంలో అగ్నిప్రమాదాలు జరగకుండా ఫైర్ సేఫ్టీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ హెచ్చరించారు.

# జనసేనలోకి వంగా గీత

**కాకినాడ, ఏప్రిల్ 1, పెన్ పవర్:**
రాష్ట్ర రాజకీయాల్లో పిఠాపురం నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం. గత ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ఈ నియోజకవర్గ నుంచి పోటీ చేసిన తర్వాత దీని ప్రాధాన్యం పెరిగింది. గత కొంతకాలంగా ఇక్కడ కూటమి దూకుడుగా ఉంది. రాష్ట్ర డిప్యూటీ సీఎం ప్రాతినిధ్యం వహిస్తుండడంతో అభివృద్ధి సైతం పరుగులు పెడుతోంది. ఇంకోవైపు టిడిపి ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే వర్మ ఉన్నారు. కూటమిపై రకరకాల అభిప్రాయాలు ఉన్న ఇక్కడ మాత్రం బలంగానే ఉంది. ఈ తరుణంలో ఇక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు తగ్గాయి. ఆ పార్టీ క్యాడర్లో నిరుత్సాహం అలుముకుంది. పవన్ పై వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన వంగా గీత ఇప్పుడు పెద్దగా యాక్టివ్ గా లేరు. ఆ నియోజకవర్గంలో వైసిపి గెలిచే ఛాన్స్ లేదని తెలిసి ఆమె పూర్తిగా సైడ్ అయినట్లు ప్రచారం నడుస్తోంది. జగన్మోహన్ రెడ్డికి సైతం తాను అక్కడ పని చేయలేనని క్లియర్ కట్ గా చెప్పినట్లు సమాచారం.మొన్నటి ఎన్నికల్లో కాకినాడ ఎంపీగా ఉన్న వంగా గీతను తీసుకొచ్చి పిఠాపురంలో పోటీ చేయించారు. మహిళ నేతకు కావడంతోపాటు గతంలో పిఠాపురం నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించడంతో ఆమె వైపు మొగ్గు చూపారు. ఆపై ముద్రగడ పద్మనాభం సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఇచ్చేది పవన్ కళ్యాణ్ ను ఓడిస్తానని శపథం చేశారు. దీంతో ఊరు హోరాహోరీగా ఉంటుందని అంతా భావించారు. కానీ అటువంటి పరిస్థితి లేదు. ఏకంగా 70000 ఓట్లకు పైగా మెజారిటీతో గెలిచారు పవన్ కళ్యాణ్. గెలిచిన తరువాత మంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ నియోజకవర్గం వర్గాన్ని శరవేగంగా అభివృద్ధి చేస్తున్నారు. అక్కడి ప్రజలు పవన్ కళ్యాణ్ పనితీరు పట్ల సంతృప్తిగా ఉన్నారని కూడా తెలుస్తోంది. మరోవైపు వైయస్సార్





కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ధైర్యం చెప్పే నేతలు లేకుండా పోయారు. రాష్ట్రస్థాయి విషయాలు మాట్లాడేందుకే అన్నట్టు ముద్రగడ పద్మనాభం పరిస్థితి ఉంది. వంగా గీత సైతం పార్టీ శ్రేణులకు పెద్దగా ప్రయారిటీ ఇవ్వడం లేదు. స్థానికంగా కూడా అందుబాటులో లేరని తెలుస్తోంది. కొద్దిరోజుల కిందట జగన్మోహన్ రెడ్డి వంగా గీతను పిలిచి మాట్లాడారట. పిఠాపురం నియోజకవర్గంలో యాక్టివ్ కావాలని సూచించారట. అందుకు ఆమె అంగీకరించలేదట. పవన్ కళ్యాణ్ ఉండగా పిఠాపురం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ గెలిచే పొజిషన్లో లేదని.. అందుకే తాను నియోజకవర్గ ఇన్చార్జి పోస్టును తీసుకోలేనని ఆమె తేల్చి చెప్పారట. తెలుగుదేశం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన వంగా గీత ప్రజారాజ్యం పార్టీలో కూడా పనిచేశారు. అందుకే ఆమె విషయంలో

పవన్ కళ్యాణ్ సైతం గౌరవంగానే మెలిగారు. ఎన్నికల ఫలితాల తర్వాత ఆమెను జనసేనలో చేర్చుకుంటామని కూడా బాహటంగానే చెప్పారు పవన్. అయితే ఇప్పుడు వంగా గీత వ్యవహార శైలి చూస్తుంటే ఆమె జనసేనకు దగ్గరవుతారా? అనే అనుమానాలు కూడా ఉన్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# వైసీపీ కొత్త గేమ్ ప్లాన్



**విజయవాడ, ఏప్రిల్ 1, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు ఒక కొత్త పోరాటం మొదలైంది. అసెంబ్లీలో తగినంత సంఖ్యాబలం లేకపోయినా, అధికార కూటమి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు వైఎస్ జగన్ నేతృత్వంలోని వైసీపీ పక్కా వ్యూహంతో ముందుకు వెళ్తోంది. రాష్ట్ర స్థాయిలో శాసనమండలిని, జాతీయ స్థాయిలో పార్లమెంటును వేదికలుగా చేసుకుని కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడమే ఈ కొత్త గేమ్ ప్లాన్ అసలు ఉద్దేశంగా కనిపిస్తోంది.అసెంబ్లీలో వైసీపీ బలం తక్కువగా ఉండటంతో, సభా కార్యక్రమాలకు దూరంగా ఉంటోంది వైసీపీ. అయితే శాసనమండలిని మాత్రం వదులుకోవడం లేదు. మండలిలో వైసీపీకి మెజారిటీ ఉండటాన్ని పూర్తిస్థాయిలో అనుకూలంగా మార్చుకుంటోంది. ఇటీవల 15 రోజుల పాటు జరిగిన సమావేశాల్లో వైసీపీ ఎమ్మెల్సీలు ప్రతిరోజూ ప్రభుత్వాన్ని నిలదీశారు.ముఖ్యంగా తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ నెయ్యి వ్యవహారం, టీటీడీ నిర్ణయాలు, రైతుల సమస్యలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, నిరుద్యోగ భర్తీ వంటి అంశాలపై వైసీపీ గట్టిగా పోరాడింది. లడ్డూ వివాదంపై చర్చ జరగాల్సిందేనని పట్టుబట్టి, వరుసగా వాయిదా తీర్మానాలు ఇచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చింది. చివరకు ప్రభుత్వం పూర్తిస్థాయి చర్చకు సిద్ధం కాకపోయినా, కనీసం స్టేట్‌మెంట్ ఇచ్చేలా చేయగలిగింది. దీన్ని వైసీపీ నేతలు తమ నైతిక విజయంగా చెప్పుకుంటున్నారు. మండలిలో ఉన్న బలాన్ని వాడుకుంటూ అధికార పక్షాన్ని సమాధానం చెప్పాల్సిన పరిస్థితికి నెట్టడంలో వారు సఫలమవుతున్నారు.అదే సమయంలో రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో పార్లమెంట్ వేదికను వైసీపీ వ్యూహాత్మకంగా వాడుకుంటోంది. వైసీపీ ఎంపీలు పార్లమెంట్‌లో గళం విప్పుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ దాడులు, శాంతిభద్రతల సమస్యలు, అమరావతి అప్పుల అంశాలను వారు ఢిల్లీ వేదికగా ఎండగడుతున్నారు.ఈ వ్యూహంలో భాగంగానే అనంతపురం జిల్లాకు చెందిన ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థకు విదేశీ నిధుల వెసులుబాటు కల్పించడంలో వైసీపీ చేసిన పోరాటం ఫలితాన్ని ఇచ్చిందని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి తిరిగి అనుమతులు ఇవ్వడం తమ విజయమేనని వారు ఘంటాపథంగా చెబుతున్నారు.అసెంబ్లీని స్కిప్ చేసినా.. మండలి, పార్లమెంట్ ద్వారా తమ వాయిస్‌ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వైసీపీ భావిస్తోంది. ఒకవైపు రాష్ట్రంలో ఎమ్మెల్సీలు, మరోవైపు ఢిల్లీలో ఎంపీలు సమాంతరంగా పోరాటం చేస్తుండటంతో కూటమి సర్కార్ రక్షణలో పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ డ్యూయల్ స్ట్రాటజీ ద్వారా వైసీపీ తన ఉనికిని చాటుకోవడమే కాకుండా, కూటమి వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచగలుగుతోంది

# పంచాయితీ రాజ్ శాఖకు అవార్డుల పంట

**నెల్లూరు, ఏప్రిల్ 1, పెన్ పవర్:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్న్న?న్న పంచాయతీరాజ్ శాఖకు జాతీయ స్థాయిలో అవార్డులు వరించాయి. రెండు విభాగాల్లో తొలిస్థానంలో నిలిచిన ఏపీ పంచాయతీరాజ్ శాఖ.. ఓ విభాగంలో రెండో స్థానంలో.. మరో రెండు విభాగాల్లో తృతీయ స్థానంలో నిలిచి అవార్డులు గెలుచుకుంది. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్, జల్ సంచయ్ -జన్ భాగీదారీ విభాగాల్లో తొలిస్థానంలో నిలిచింది. మొత్తంగా గతంలో 24వ ప్లేసులో ఏపీ పంచాయతీరాజ్ శాఖ .. నేడు దేశంలోనే తొలి స్థానంలో నిలిచిందిడిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఏపీ పంచాయతీరాజ్ శాఖకు జాతీయ స్థాయిలో అవార్డులు పంట పండింది. ఏపీ పంచాయతీరాజ్ శాఖ జాతీయ స్థాయిలో రెండు విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. ఒక విభాగంలో ద్వితీయ స్థానంలో నిలవగా., మరో రెండు విభాగాల్లో మూడో స్థానంలో నిలిచి అవార్డులు గెలుచుకుంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం, వివిధ సేవల్లో మెరుగైన పనితీరు ఆధారంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ ఈ అవార్డులను ప్రకటించింది.రాష్ట్రీయ గ్రామస్వరాజ్ అభియాన్, జల్ సంచయ్-జన్ భాగీదారి విభాగంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచింది. గత ప్రభుత్వం హయాంలో 24వ స్థానంలో నిలిచిన ఏపీ పంచాయతీరాజ్ శాఖ.. ఈసారి దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం విశేషం. గ్రామ పంచాయతీలు స్వయం సమృద్ధి సాధించేలా చేయటం, అలాగే ప్రణాళికబద్ధమైన అభివృద్ధి కోసం రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్‌ను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. అలాగే జల్ సంచయ్ - జన్ భాగీదారీ కార్యక్రమం కింద తక్కువ ఖర్చుతో వర్షపు నీటిని నిల్వచేసే పద్ధతులను ప్రోత్సహిస్తారు. ఈ రెండు విభాగాల్లో దేశంలోనే తొలి స్థానంలో ఏపీ పంచాయతీరాజ్ శాఖ నిలిచింది.మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఐదు మంత్రిత్వ శాఖల బాధ్యతలు చూస్తున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, పర్యావరణ శాఖ, శాస్త్ర సాంకేతికత శాఖలను పవన్ కళ్యాణ్ పర్యవేక్షిస్తున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా.. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల నిర్మాణం, తాగునీటి సౌకర్యాలను పవన్ కళ్యాణ్ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇందులో భాగంగా పల్లెపండుగ 1.0, పల్లెపండుగ 2.0 కార్యక్రమాలు చేపట్టారు.అలాగే ఒకేసారి రికార్డు స్థాయిలో గ్రామసభలు నిర్వహించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. గ్రామసభలలో వచ్చిన వినతుల ఆధారంగా పల్లెవెలుగు కార్యక్రమాలు చేపట్టి రోడ్లు, డ్రెయిన్లు, తాగునీటి సౌకర్యాలు కల్పిస్తున్నారు.

## మహిళ క్రికెట్‌లో సంచలనం.. టీమిండియా

# రికార్డు బ్రేక్ చేసిన కివీస్ కెప్టెన్



**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూజిలాండ్ వర్సెస్ సౌతాఫ్రికా మహిళల రెండో వన్డే వెల్లింగ్టన్ వేదికగా జరిగింది. ఈ మ్యాచులో కివీస్ అమ్మాయిల జట్టు చారిత్రత్మక విజయాన్ని నమోదు చేసింది. సఫారీ జట్టు నిర్ధేశించిన 347 పరుగుల టార్గెట్ న్ని చేధించి టీమిండియా పేరిట ఉన్న ప్రపంచ రికార్డును న్యూజిలాండ్ తిరగరాసింది. ఉమెన్స్ వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక పరుగులు ఛేజ్ చేసిన జట్టుగా బ్లాక్ క్యాప్స్ రికార్డుల్లోకి ఎక్కింది. కాగా ఇంతకు ముందు ఈ హిస్టరీ భారత మహిళల జట్టు పేరుపై ఉండేది. వన్డే ప్రపంచకప్-2025లో ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ లో ఉమెన్ ఇన్ బ్లూ.. 339 రన్స్ లక్ష్యాన్ని చేజ్ చేసింది. ఇప్పుడు ఈ రికార్డును న్యూజిలాండ్ బ్రేస్ చేసేసింది. ఈ మ్యాచ్ మొదట బ్యాటింగ్ చేసిన ప్రోటీస్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 346 రన్స్ చేయగా.. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో అన్నేకే బోష్ (91), కెప్టెన్ లారా వోల్వార్డ్(69), ట్రయోన్(52), జాఫ్టా(37) అద్భుతంగా ఆడారు.

ఇక ఈ భారీ లక్ష్య చేధన కోసం బరిలోకి దిగిన న్యూజిలాండ్ బ్యాటర్లు సుజీ బేట్స్(8), ప్లిమ్మర్(23), మ్యాడీ గ్రీన్(13) ఘోరంగా విఫలం కావడంతో కెప్టెన్ అమెలియా కెర్ మాత్రం సంచలన ఇన్నింగ్స్ ఆడింది. ఓ వైపు క్రమంగా వికెట్లు పడుతున్నప్పటికి ఆమె మాత్రం తన విధ్వంసకర బ్యాటింగ్ ని కొనసాగించింది. చివరి ఓవర్లో 11 పరుగులు కావాల్సి ఉండగా.. కేర్ వరుసగా 3 బౌండరీలు బాది కివీస్ జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించింది. ఈ మ్యాచులో కెప్టెన్ అమేలియా కెర్ కేవలం 139 బంతుల్లో 23 ఫోర్లు, ఒక సిక్సుతో 179 పరుగులు చేసి అజేయంగా నిలిచింది.

మొత్తంగా మహిళల వన్డే క్రికెట్లో లక్ష్య చేధనలో అత్యధిక వ్యక్తిగత స్కోర్ సాధించిన రెండో ప్లేయర్ గా అమెలియా కేర్ నిలిచింది. అలాగే న్యూజిలాండ్ గడ్డపై వన్డేల్లో అత్యధిక వ్యక్తిగత పరుగులు సాధించిన మహిళ ప్లేయర్ గా కూడా కేర్ చరిత్ర నెలకొల్పింది. మ్యాచ్ అనంతరం జరిగిన మీడియా ప్రెజెంటేషన్‌లో కేర్ మాట్లాడుతూ.. ఈ ఇన్సింగ్స్ నాకు చాలా ప్రత్యేకమైనది. మేము డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్నప్పుడు కూడా గెలవగలమని నమ్మా, నేను మైదానంలోకి వెళ్లిన తర్వాత ముందుకు సాగాల్సిందేనని ఫిక్స్ అయినట్లు వెల్లడించింది.

# ఐపీఎల్‌లో డబ్బులు రావు.. అందుకే ఆడట్లేదు: ఆడమ్ జంపా

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచంలోని అత్యుత్తమ వైట్ బాల్ స్పిన్నర్లలో ఒకడైన ఆస్ట్రేలియా లెగ్ స్పిన్నర్ ఆడమ్ జంపా, ఐపీఎల్ 2026 వేలానికి దూరంగా ఉండటంపై సంచలన వ్యాఖ్యలు చేశాడు. తన నైపుణ్యానికి ఐపీఎల్‌లో సరైన విలువ, డబ్బు లభించడం లేదని, అందుకే ఈ లీగ్‌లో ఆడటం లేదని స్పష్టం చేశాడు. ప్రస్తుతం జంపా పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)లో కరాచీ కింగ్స్ తరఫున ఆడుతున్నాడు. ఇటీవల ఒక పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ జంపా తన అసంతృప్తిని బయటపెట్టాడు. "ఈ ఏడాది నేను ఐపీఎల్ నుంచి తప్పుకున్నాను. నిజం చెప్పాలంటే, నా లాంటి నైపుణ్యం ఉన్న ఆటగాడికి ఐపీఎల్‌లో ఇతర నైపుణ్యాలు ఉన్నవారికి లభించేంత డబ్బు రాదు. ఐపీఎల్ కోసం చాలా సమయం కేటాయించాల్సి ఉంటుంది. కానీ, అందుకు తగిన ప్రతిఫలం లేనప్పుడు అంత సమయం వెచ్చించడం సరైన నిర్ణయం అని నాకు అనిపించలేదు" అని జంపా వివరించాడు. గతంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) జంపాను విడుదల చేయగా, అతను ఈసారి వేలం కోసం తన పేరును నమోదు చేసుకోలేదు. 2016లో రైజింగ్ పుణె సూపర్ జెయింట్స్‌తో అరంగేట్రం చేసిన అతను, ఆ తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ), రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) జట్లకు కూడా ప్రాతినిధ్యం వహించాడు. మొత్తం 22 ఐపీఎల్ మ్యాచ్‌లలో 8.37 ఎకానమీ రేటుతో 31 వికెట్లు పడగొట్టాడు. అయితే, ఏ సీజన్‌లోనూ ఆరు కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడలేకపోయాడు.

పీఎస్ఎల్‌లో ఆడాలన్నది చివరి నిమిషంలో తీసుకున్న నిర్ణయమని జంపా తెలిపాడు. మొదట విశ్రాంతి తీసుకోవాలని భావించినా, నెల రోజుల క్రితం పీఎస్ఎల్ నుంచి అవకాశం రావడంతో వెంటనే అంగీకరించానని చెప్పాడు. ఐపీఎల్ నిబంధనల ప్రకారం తుది జట్టులో నలుగురు విదేశీ ఆటగాళ్లకే అవకాశం ఉంటుంది. దీంతో ఫ్రాంచైజీలు ఎక్కువగా పవర్ హిట్టర్లు, ఆల్-రౌండర్లు, ఫాస్ట్ బౌలర్ల కోసం భారీ మొత్తంలో ఖర్చు చేస్తాయి. స్పిన్నర్ల విషయంలో భారత్‌లో



నాణ్యమైన స్థానిక ఆటగాళ్లు అందుబాటులో ఉండటంతో విదేశీ స్పిన్నర్లకు పెద్దగా డిమాండ్ ఉండటం లేదు. జంపా వ్యాఖ్యలు ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

# భారత్-జింబాబ్వే మధ్య రెండు సిరీస్‌లు.. షెడ్యూల్ విడుదల



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్ ఛాంపియన్‌గా నిలిచిన టీమిండియా మరో అంతర్జాతీయ సిరీస్‌కు సిద్ధమైంది. ఈ ఏడాది జులైలో జింబాబ్వేలో పర్యటించి మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో పాల్గొననుంది. ఈ మేరకు జింబాబ్వే క్రికెట్ బోర్డు అధికారిక ప్రకటన విడుదల చేసింది. హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జులై 23, 25, 26 తేదీల్లో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. భారత కాలమానం ప్రకారం అన్ని మ్యాచ్‌లు సాయంత్రం 4:30 గంటలకు ప్రారంభమవుతాయి. ఇటీవల ముగిసిన 2026 టీ20 ప్రపంచకప్‌లోనూ ఇరు జట్లు తలపడ్డాయి.

చెన్నైలో జరిగిన సూపర్-8 దశ మ్యాచ్‌లో భారత్ 72 పరుగుల తేడాతో జింబాబ్వేపై ఘన విజయం సాధించింది. అంతకుముందు 2024 టీ20 ప్రపంచకప్ గెలిచిన వెంటనే కూడా టీమిండియా జింబాబ్వేలో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడి 4-1 తేడాతో గెలుపొందింది. తాజా ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా, శ్రీలంక వంటి బలమైన జట్లు ఉన్న గ్రూప్‌లో టాప్‌లో నిలిచి సూపర్-8కు చేరిన జింబాబ్వే, అదే జోరును సొంతగడ్డపై కొనసాగించాలని భావిస్తోంది.

ఈ సిరీస్‌పై జింబాబ్వే క్రికెట్ మేనేజింగ్ డైరెక్టర్ గివ్‌మోర్ మకోనీ మాట్లాడుతూ.. "భారత్‌తో మ్యాచ్‌లంటే ఎప్పుడూ భారీ ఆసక్తి ఉంటుంది. ప్రపంచ ఛాంపియన్లతో సొంతగడ్డపై తలపడటం మా ఆటగాళ్లకు ఒక గొప్ప అవకాశం. ప్రపంచకప్‌లో మా ప్రదర్శన ప్రోత్సాహకరంగా ఉంది. ఈ సిరీస్ ద్వారా ఆ జోరును కొనసాగించి, అంతర్జాతీయ క్రికెట్‌లో మరింత పోటీ శక్తిగా ఎదగడానికి ఇది బలమైన పునాది వేస్తుంది" అని వివరించారు. ఇక, వచ్చే ఏడాది ఆరంభంలో జింబాబ్వే జట్టు భారత్‌లో పర్యటించనున్నట్లు బీసీసీఐ ఇదివరకే ప్రకటించింది. 2027 జనవరిలో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగనుంది. కోల్‌కతా (జనవరి 3), హైదరాబాద్ (జనవరి 6), ముంబై (జనవరి 9) ఈ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. దాదాపు 25 ఏళ్ల తర్వాత జింబాబ్వే జట్టు భారత్‌లో ద్వైపాక్షిక సిరీస్ ఆడనుండటం విశేషం. చివరిసారిగా 2002 మార్చిలో జింబాబ్వే భారత్‌లో పర్యటించింది. ఈ సుదీర్ఘ విరామం తర్వాత భారత్‌లో పర్యటించడంపై మకోనీ సంతోషం వ్యక్తం చేశారు. "రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ ద్వైపాక్షిక సిరీస్ కోసం భారత్‌లో పర్యటించడం ఒక చారిత్రాత్మక క్షణం. ఇది మా ఆటగాళ్లకు దక్కిన గౌరవం, విలువైన అవకాశం. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని, మా జట్టుకు ఎంతో అనుభవాన్ని ఇస్తుందని ఆశిస్తున్నాం" అని తెలిపారు.

# అఖిల్ ని మారుతి లైన్ లో పెడుతున్నాడా?

అక్కినేని వారసుడు అఖిల్ సక్సెస్ కోసం ఎలా ఎదురు చూస్తున్నాడో? చెప్పాల్సిన పనిలేదు. ఎన్నో ఆశలు పెట్టుకున్న -ఏజెంట్- ఫలితం ఊహించని విధంగా రావడంతో? మరోసారి ఫ్లాప్ రూపంలో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. -మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్ లర్- తో వచ్చిన సక్సెస్ ను -ఏజెంట్- తోనూ కొనసాగించాలని చూసిన ఆలోచనకు బ్రేక్ పడింది. -ఏజెంట్- హిట్ అయితే కెరీర్ కొత్త టర్నింగ్ తీసుకుంటుందని ఎంతో ఆశించాడు కానీ ఫలితం తీవ్ర నిరాశనే మిగిల్చింది. దీంతో కొత్త కథలు, దర్శకుల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నాడు.





ప్రస్తుతం మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వంలో -లెనిన్- లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతోన్న చిత్రమిది. ఇప్పటికే చిత్రీకరణ ముగింపు దశకే చేరుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా జరుగు తున్నాయి. సమ్మర్ కానుకగా రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. అయితే అగ్ర హీరోల చిత్రాలు రిలీజ్ కు ఉండ టంతో వెనక్కి తగ్గుతున్నాడు. మరి తదుపరి చిత్రాల సంగతేంటి? అంటే ఓ ఇంట్రెస్టింగ్ విషయం లీకైంది. అఖిల్ కోసం మారుతి ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే అఖిల్ తో రెండు..మూడు మీటింగ్లు కూడా జరిగాయని సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది.

మరి ఈ కాంబో సెట్ అవుతుందా? లేదా? అన్నది ఇంకా చర్చల దశలో ఉంది కాబట్టి క్లారిటీ రావడానికి సమయం పడతుంది. మారుతి చివరిగా ప్రభాస్ తో తెరకెక్కించిన -ది రాజాసాబ్- ఫ్లాప్ అయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి మారుతి హీరోల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తర్వాత ఏ హీరోతో సినిమా చేసిన అది పక్కా హిట్ అవ్వాలనే కసితో పని చేస్తున్నాడు. ఇప్పటికే మారుతి అక్కినేని కాంపౌండ్ లో నాగచైతన్య హీరోగా -శైలిజ రెడ్డి అల్లుడు- అనే సినిమా తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చింది. కానీ కమర్శియల్ గా మంచి లాభాలే తెచ్చి పెట్టింది. ఆ పాజిటివ్ సైన్ అఖిల్ సినిమా పరంగా కలిసొచ్చే అవకాశం ఉంది.ధ

అఖిల్ కూడా కొత్త దర్శకుల్ని ఎంచుకోవడంలో విఫలమవుతున్నాడు. ఇంత వరకూ అతడు చేసిన ప్రయత్నాల్లో ఒకటి రెండు తప్ప పెద్దగా కలిసి రాలేదు. ఈ క్రమంలో మారుతి లాంటి అనుభవం ఉన్న దర్శకుడితో సినిమా చేస్తే అఖిల్ కి ప్లస్ అవుతుందనే భావన ఉంది. ఇంకా అఖిల్ వేర్వేరు దర్శకులతోనూ టచ్ లో ఉన్నాడు. వాళ్లందరిలో ఎవరి మంచి కథతో ముందుకొస్తే వాళ్లతోనే ముందుకెళ్తాడు. మరి మారుతి విషయంలో ఎలాంటి ప్రకటన వస్తుందో చూడాలి.



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D. No. 41-1/5-1, Srinivasa Tower, Flat No. S2, Gowthami Nagar, Krishnalanka, Vijayawada, NTR Dist. editor GANTYADA APPARAO. PRGI Registration No. " APTEL/25/A4561" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965